17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 07 సెప్టెంబర్ 2024 | పేజీలు 13

# చాగల్లు రిజర్వాయర్ సమగ్ర పరిశీలన



**రిజర్వాయర్ లో పూర్తి నీటిని నింపగలిగేందుకు చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** జిల్లాలోని పెద్దపప్పూరు మండలం పరిధిలో గల చాగల్లు రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సమగ్రంగా పరిశీలించారు. శుక్రవారం పెద్దపప్పూరు మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ మండలం లోని చాగల్లులో పెన్నా నదిపై నిర్మించిన చాగల్లు రిజర్వాయర్ ను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం ఎంత, ఇప్పుడు ఎంత నీరు నిల్వ చేస్తున్నాము, పూర్తి సామర్థ్యానికి తగ్గట్టు నీటి నిల్వకు ఉన్న సమస్యలు, ఇన్ఫ్ ఫ్లో ఎంతవుంది, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాగల్లు

మిగతా 2లో

## బీసీ గురుకులాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

05

రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్ సవిత




# రోస్టర్ నిబంధనలకు విరుద్ధంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో అదనపు సీట్ల భర్తీ

- నోటిఫికేషన్‌లో ఎస్సీ విద్యార్థులు మాత్రమే అర్హులని చెప్పి.. ఇప్పుడు ఎస్టీ, బీసీలకు సీట్లు
- డిసివో ఇష్టారాజ్యంగా సీట్లు భర్తీ చేస్తున్నారని జిల్లా దళిత సంఘాల విమర్శ
- ఎస్సీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్న డిసివోను సస్పెండ్ చేయాలని డిమాండ్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము జిల్లాలోని ఎనిమిది అంబేద్కర్ గురుకుల పాఠశాలలకు 5,6,7,8 తరగతుల్లో 183 అదనపు సీట్లు జిల్లా కలెక్టర్ చొరవతో రాష్ట్ర గురుకుల సెక్రటరి ఆమోదంతో మంజూర య్యాయి. డిసివో మురళీకృష్ణ ఆగష్టు 29న అదనపు సీట్ల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ నోటిఫికేషన్‌లో మంజూరైన అదనపు సీట్లకు ఎస్సీ విద్యార్థులు మాత్రమే అర్హులని, రోస్టర్ ప్రకారమే సీట్లు భర్తీ చేయడం జరుగుతుందని పత్రిక ప్రకటన కూడా విడుదల చేశారు. ఈ అదనపు సీట్లల్లో 5వ తరగతిలో మాత్రంలో 2024-బ్రాగ్‌సెట్ మెరిట్ ఆధారంగీ సీట్ల కేటాయింపులు చేయగా, 6,7,8 తరగతుల్లో మాత్రం అదనపు సీట్ల భర్తీకి ఈనెల 4న ఆయ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించగా, 5వ తేదీన ఎంపికైన విద్యార్థుల జాబితాను ఆయా పాఠశాలలు, డిసివో కార్యాలయ నోటీసు బోర్డులో ప్రదర్శించారు. ఎంపికైన జాబితాలో ఎస్టీ,బీసీల విద్యార్థుల పేర్లు ఉండటంపై జిల్లా దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అదనపు సీట్ల భర్తీ అన్ని ఎస్సీ విద్యార్థుల

మిగతా 02 ▸▸















04

## సాగునీటి సంఘాలకు ఊపిరి

- 9 ఏళ్ల తర్వాత ఎన్నికల నిర్వహణ
- ఓటర్ల జాబితా తయారీయే కీలకం






## చాగల్లు రిజర్వాయర్ సమగ్ర పరిశీలన

▸▸ మొదటి పేజీ తరువాయి

రిజర్వాయర్‌లో పూర్తి సామర్థ్యానికి తగ్గట్టు ఎక్కువ నీటిని నింపగలిగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చాగల్లు రిజర్వాయర్ ను 1.5 టీఎంసీల నీటిని విలువచేసే సామర్థ్యంతో నిర్మించగా, ప్రస్తుతం 0.9 టిఎంసిలు మాత్రమే నిల్వ చేస్తుండగా, మిగిలిన 0.6 టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు ఉన్న సమస్యలను పరిశీలించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిశీలన చేసి ప్రభుత్వానికి తెలియజేయాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. రిజర్వాయర్ లో ఏవైనా మరమ్మత్తులు అవసరమైతే వాటిని చేపట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎల్.సి ఎస్ఈ రాజశేఖర్, ఇరిగేషన్ ఈఈ రమణారెడ్డి, తహసిల్దార్ బాలాజీ, ఎంపీడీవో రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## సింధూర మండల సమాఖ్య
# 21వ వార్షిక మహాసభ



శెట్టూరు మేజర్ న్యూస్ : శుక్రవారం శెట్టూరు వెలుగు కార్యాలయం నందు సిందూర మండల సమాఖ్య 21 వ వార్షిక మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండలంలోని వివిద గ్రామ సంఘాలనుంచి కొత్తగా ఎన్నికైన ప్రతినిధులు హాజరుకావడం జరిగింది. ఈ సమావేశం ఎంఎస్ లీడర్ గోవిందమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సంఘాలు / గ్రామసంఘాలు / మండల సమాఖ్య సుస్థిరత బలోపేతం గురుంచి ఎపిఎం సర్దానప్ప తెలియజేశారు. అలాగే గత సంవత్సరంలో చేసిన తీర్మాణాల పైన చర్చ, ఆడిటర్‌ల నియామకం, భవిష్యత్‌లో తీసుకొనబోయే ప్రణాళికల గురుంచి చర్చ చేయడం జరిగింది చివరగా రెండు సంవత్సరాలు పదవీకాలం పూర్తీ అయిన మండల సమాఖ్య లీడర్స్ ను తొలగించి వారి స్థానంలో కొత్తగా మండల సమాఖ్య ప్రతినిధులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలిగా ములకలేడు గ్రామం నుంచి రామలక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా ఎర్రబోరెపల్లి నుంచి సన్నక్క, సెక్రెటరీగా శెట్టూరు నుంచి అనితమ్మ, జాయింట్ సెక్రెటరీ గా అయ్యగార్లపల్లి నుంచి లక్ష్మీదేవి, కోశాధికారిగా చింతర్లపల్లి గ్రామం నుంచి రామలక్ష్మి. పై వారిని ఏకగ్రీవంగా ఇసి మెంబెర్స్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతితులుగా సెట్టూరు గ్రామ సర్పంచ్ కుమార్, మండల మాజీ కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి, మాజీ జెడ్పిటిసి గురు, మాజీ ఎంపిపి రామరాజు, టిడిపి నాయకులు నగేష్, హనుమంతరెడ్డి, ఎపిఎం సర్దానప్ప, ఎల్‌సి కామరాజు, స్త్రీనిధి మేనేజర్ రంగనాథ్, సిసి శ్యామన్న, సిసి మంజునాథ, సిసి రమేష్, సిసి తిప్పేస్వామి ఎంఎస్ అకౌంటెంట్ విఓఎస్ పాల్గొన్నారు.

## తిమ్మనచెర్లలో
## పౌష్టికాహార మాసోత్సవాలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు తిమ్మనచర్ల ఏరియా అంగన్వాడి కంద్రంలో పౌష్టికాహార ప్రాధాన్యత గురించి తల్లలకు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో వచ్చిన తల్లులకు, గర్భవతులకు, బాలింతలకు సమతుల ఆహారం తగిన మోతాదులో తినాలని, ఆకుకూరలు, కూరగాయల, పండ్లు, రాగులు కొర్రం బెల్లం పజ్లూలు మొదలైనవన్ని చిరుధాన్యాలు తినాలని, రాగులు, కొర్రలు, బెల్లం, గుడ్లు, పాలు, అంగన్‌వాడి కేంద్రంలో ఇచ్చేవే కాక ఇంటి దగ్గర దొరికే ఆకుకూరలు, ఇచ్చలికూర మునగాకు వంటి ఆకుకూరలు వారానికి కనీసం రెండు, మూడు సార్లైనా తీసుకోవాలన్నారు. అలాగే వంటలు వండేటప్పుడు పరిశుభ్రంగా వండాలని తెలియజేశారు. బీరకాయలు, కాకరకాయలు పైన చెక్కతో సహా తీసుకొని తినాలని పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారం తినడం వల్ల ప్రేగులలో ఉండే ఆహారం బాగా జీర్ణం అవుతుందని అలాగే ప్రతి రోజు ఆహారం వండేటప్పుడు కాయగూరలను కడిగి కోయాలని తెలియజేశారు. అలాగే పౌష్టిక ఆహార వారోత్సవాల్లో భాగంగా పాత గుంతకల్లు శ్రీదేవి సూపర్వైజర్ ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోత్సవాలు జరిపారు. నవధాన్యాలతో చేసిన ఆహారము ఇవ్వాలని శ్రీదేవి సూపర్వైజర్ సూచించారు. అలాగే ఆకుకూరలు, కాయగూరలతో కూడిన ఆహారము మెత్తగా ఉడికించి పిల్లలకి పెట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## రోస్టర్ నిబంధనలకు విరుద్ధంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో అదనపు సీట్ల భర్తీ

▸▸ మొదటి పేజీ తరువాయి

మాత్రమే అర్హులని, వారే ధరఖాస్తు చేసుకోవాలని డిసివో నోటిఫికేషన్, పత్రిక ప్రకటన ఇచ్చి ఇప్పుడు అదనపు సీట్ల భర్తీలో ఎంపిక జాబితాలో ఎస్టీ,బీసీ విద్యార్థులకు సీట్లు ఎలా కేటాయిస్తారని, రోస్టర్ నిబంధనలను అతిక్రమించి డిసివో సీట్లు ఎలా భర్తీ చేస్తారని జిల్లా దళిత సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అంబేద్కర్ గురుకుల పాఠశాలలు తన సొంత పాఠశాలలన్న రీతిలో డిసివో ఇష్టారాజ్యంగా సీట్లు భర్తీ చేస్తూ ఎస్సీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. జిల్లా డీసీవోగా మురళీకృష్ణ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి గత ఏడాది, ప్రస్తుత ఏడాది కూడా అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సీట్ల భర్తీ వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిపారని మండిపడుతున్నారు. సీట్ల భర్తీ పూర్గిఆ నిబంధనలు, మెరిట్ ప్రకారమే చేస్తున్నామని డీసీవోనే చెబుతూ, మరలా అదే డీసీవోనే నిబంధనలు, మెరిట్ పాటించకుండా సీట్లు కేటాయిస్తున్నారని విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో సీట్ల భర్తీపై త్వరిగతిన పూర్తిస్థాయి విచారణ జరిపి ఎస్సీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్న డిసివోను సస్పెండ్ చేయాలని దళిత సంఘాలు జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేస్తున్నాయి.



**రోస్టర్ నిబంధనలకు విరుద్ధంగా ఎస్టీ,బీసీ విద్యార్థులకు ఇచ్చిన సీట్ల వివరాలు**

### ఎస్టీ,బీసీ కోటా సీట్లు ఖాళీలు ఏర్పడిన చోట మాత్రమే ఇచ్చాం

**-ఏ. మురళీకృష్ణ, ఉమ్మడి అనంతపురము గురుకుల పాఠశాలల జిల్లా కో ఆర్డినేటర్**

అనంతపురము జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో అదనపు సీట్లు మంజూరు కాక ముందు పలు పాఠశాలల్లో ఎస్టీ,బీసీ కోటా సీట్లు ఖాళీలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం మంజూరైన అదనపు సీట్లలో ఆ ఎస్టీ,బీసీ కోటా ఉన్న పాఠశాలల్లో మాత్రమే ఎస్టీ,బీసీ విద్యార్థులకు సీట్లు ఇచ్చాం. అత్యధికం శాతం ఎస్సీ విద్యార్థులకు మాత్రమే సీట్లు ఇచ్చాం.

## "సూర్య" విలేకరి
# అంతు చూస్తాం

### నా పైనే వార్త రాస్తాడా? వాడిని రెండు మూడు రోజుల్లో ఏమైనా చేస్తాం

- **సిబిఐ ఆఫీసర్ అంటూ.. సూర్య విలేకరిని చంపుతామంటూ ఓ సెంట్రల్ ఫోర్స్ అధికారి దురాహంకారం**
- **తన మిత్రుడి ఆర్బికే వ్యవసాయ సహాయకుడు ఓం శివ ప్రకాష్ పై వార్త రాసినందుకు సూర్య విలేకరి పై కక్ష కట్టి దుష్ప్రచారానికి ఒడిగట్టిన కళ్యం ఆర్.బి.కె వ్యవసాయ సహాయక ఉద్యోగి**

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్** : రెండు రోజుల క్రితం కళ్లెం ఆర్ బి కే వ్యవసాయ సహాయకుడు ఓం శివ ప్రకాష్ అనే ఉద్యోగి పై "నేటి దినపత్రిక సూర్య"లో కథనం ప్రచురించడం జరిగింది. ఈ కథనంపై అధికారులు స్పందించారు. స్పందించి ఆ ఉద్యోగికి మెమో అందించారు. దీంతో ఆ ఉద్యోగి సూర్య విలేకరి పై దుష్ప్రచారం చేస్తూ, బెదిరిస్తూ, బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్నాడు. శుక్రవారం మధ్యాహ్న సమయంలో సూర్య విలేకరి శివప్రసాద్ కు కాల్ చేసి నేను సీబీఐ ఆఫీసర్ అంటూ మద్యం సేవించి, తన అనుచరుల దగ్గర సూర్య విలేకరికి కాల్ చేసి నేను సిబిఐ ఆఫీసర్ అంటూ తన అనుచరుల నుంచి కాల్ చేయించాడు. దీంతో ఆగకుండా తన విధులు ముగించుకుని కళ్లెం గ్రామంలోకి సూర్య విలేకరి ఎంట్రీ కాగానే నానా ఇబ్బందులకు గురి చేస్తూ తన బైక్ పైన కూర్చుని సూర్య విలేకరి బైక్ ని గుద్దే ప్రయత్నం చేశాడు, ఏంటి అలా చేస్తున్నావ్ అంటూ సూర్య విలేకరి ప్రశ్నించగా నా ఇష్టం నీ కథ ఈ రోజు నుంచి మొదలవుతుందంటూ బెదిరింపులకు దిగాడు. దీంతో స్థానిక ఎస్సై గురు ప్రసాద్ రెడ్డికి సమాచారం అందించగా హుటా హుటిన కళ్లెం గ్రామానికి వచ్చాడు. పోలీసుల సర్ది చెప్పినా కూడా మద్యం మైకంలో ఉన్న ఆ ఐటీ బీటీ ఆఫీసర్ దురాహంకారంతో ఎందుకు నన్ను చూస్తున్నావ్, నన్ను చూసావు నీ కథ కంచిక చేరినట్టుగా ఉంటుందని ఆ మద్యం మత్తులో ఉన్న ఆర్.బి.కె వ్యవసాయ నాయకుడి ఓం శివ ప్రకాష్ అనుచరుడుగా కొనసాగుతున్న ఆ సెంట్రల్ ఫోర్స్ అధికారి సూర్య విలేకరిని నేను సిబిఐ ఆఫీసర్ అని బెదిరింపులకు దిగాడు. ఈ నేపథ్యంలో గ్రామంలోని భయాందోళనకు కలిగించే విధంగా ఆర్.బి.కె వ్యవసాయ నాయకుడు ఓం శివ ప్రకాష్ ఆయన శైలి అలాగే ఉన్నట్టుగా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో తన అవినీతి మరక ఎక్కడ బయటపడుతుందని సూర్య విలేకరిపై అభాండాలకు తెర లేపాడు. విధి నిర్వహణలో భాగంగా విలేఖరి శివ ప్రసాద్ శుక్రవారం ఉదయం హీరేహాళ్ కు వెళ్లి తన విధులను ముగించుకుని సాయంత్రం ఇంటికి వచ్చే సమయంలో కళ్లెం ఆర్ బి కే వ్యవసాయ సహాయకుడిగా పనిచేస్తున్న ఓం శివ ప్రకాష్, ఓ సెంట్రల్ పోస్ట్ అధికారి కి మద్యం తాపించి గొడవలకు తెరలేపాడు. తనకు ఏ సంబంధం లేనట్టుగా మద్యం సేవించి మన గ్రామానికి ప యనమయ్యాడు. దీంతో ఓ ముగ్గురిని వెంటేసుకుని ఆ సెంట్రల్ పోలీస్ అధికారి పెనంపల్లి లక్ష్మన్న సూర్య విలేకరిఅటువైపు రాయదుర్గం కు వెళుతున్న సమయంలో కళ్లెం ఆర్బికే వ్యవసాయ సాయకుడు శివ ప్రకాష్ సూర్య విలేకరులను చూస్తూ చెయ్ చూపించి నీ కథ చూస్తాం ఇప్పటినుంచి నువ్వు ఎలా తిరుగుతావో అంతు చూస్తామంటూ హెచ్చరించాడు. ఈ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలంటూ గ్రామ లో ని రైతుల నుంచి పెద్ద ఎత్తున గత ఐదేళ్లలో దోపిడీకి పాల్పడినట్లు తెలిపారు. ఏ రైతు కూడా తన పంట పొలాలలో వేసిన ఈ క్రాపింగ్ చేయకపోగా విలేఖరి పైనే ఎదురుదాడికి దిగడం, నన్ను ఎవరు ఏం చేస్తారులే, అనడం ఉదాంతానికి దారితీసింది. ఈ నేపథ్యంలో సూర్య విలేకరి కి ప్రాణహాని ఉంది. తనకు రక్షణ కల్పించవలసిందిగా సంబంధిత అధికారులకు తెలియజేయడమైనదిని పేర్కొన్నారు.



## మట్టి గణపతిని పూజిద్దాం..
# పర్యావరణాన్ని కాపాడుదాం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే కూర్చో పెట్టాలని విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పేర్కొన్నారు. గుంతకల్ పట్టణంలోనే విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం 250 మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన గణపతి లను పూజించటం వల్ల అవి నీటిలో కలపడం వల్ల నా అనారోగ్యాలకు దారి తీసే అవకాశం ఉందని కావున ఆరోగ్యాలు కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ మట్టి గణపతి పూజించాలని అన్నారు. ప్రజలు ఆరోగ్యాలతో ఉండాలని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఈశ్వరయ్య ఆచారి, సలహాదారులు సంజీవయ్య ఆచారి, శ్రీనివాసులు ఆచారి, ప్రెసిడెంట్ కె రవి ఆచారి, సెక్రటరీ నటేష్ ఆచారి మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జెసి పవన్ కుమార్ రెడ్డి
# పుట్టినరోజు వేడుకలు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని శ్రీనివాసపురం లో ఉన్న శ్రీ శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమం నందు జెసి పవన్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు శ్రీ మాత సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 30వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెసి పవన్ కుమార్ రెడ్డి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో,ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. అనంతరం శ్రీమాతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం వృద్ధులు వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమనికి మరియు భగత్ సింగ్ నగర్ జెసి కుటుంబ అభిమానులు రైల్వే స్టేషన్ మాస్టర్ రమేష్ , శ్రీనివాసులు, నాగేంద్ర , కుళ్ళయప్ప , పవన్ , అభిషేక్, అరవింద్ , మహేంద్ర , గంగాధర్ , లడ్డు. తదితర యువకులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యం మెరుగుపరచాలి

## పట్టణంలో ఇంటింటికి కొళాయి పల్స్ సర్వే



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణముతో పాటు మండల వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యం పనులు మెరుగుపరచాలని మండల విస్తరణ అధికారి పోసా చంద్రమౌళి తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో మండల విస్తరణ అధికారి పోసా చంద్రమౌళి ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం మెరుగు, ఇంటింటికి కొళాయి పల్స్ సర్వే పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, డయేరియా, చికెన్ గునియా లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని చోట్ల పారిశుద్ధ్యం పనులు చేయాలన్నారు. డ్రైనేజీలపై పంచాయతీ కార్మికులతో బ్లీచింగ్ పౌడర్ చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పట్టణంలో ఇంటింటికి కులాయి పల్స్ సర్వే 70.91 శాతం మాత్రమే చేసినట్లు తెలిపారు. మిగిలిన సర్వే పూర్తిచేసి శుక్రవారం లోపు వంద శాతానికి చేరుకోవాలని గుర్తు చేశారు. విస్తరణ అధికారి ఆదేశాల మేరకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పమీద పంచాయతీ కార్యదర్శులు మండల వ్యాప్తంగా 19 సచివాలయాల సిబ్బంది తో కలిసి ఇంటింటి పల్స్ సర్వే చేపట్టారు. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి ఇంటికి కొళాయి ఉన్నదా, లేదా అని పరిశీలించారు. కొళాయి ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరుగుతుందా, లేదంటే ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అన్న విషయాన్ని ఇంటి యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గౌస్ సాహెబ్, రాఘవేంద్ర, రమణ కుమార్, వసికేరి మహేష్, నాగభూషణ, నాగరాజు, మండల వ్యాప్తంగా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇసుక టిప్పర్ బోల్తా..

**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పెన్నానది 44వ జాతీయ రహదారి వంతెన సమీపంలో శుక్రవారం వేకువజామున ఓ ఇసుక టిప్పర్ బోల్తా పడింది. స్థానికుల సమాచారం మేరకు... పెన్నానది నుంచి ఇతర ప్రాంతాలకు టిప్పర్తో అక్రమంగా ఇసుకను తరలించేందుకు యత్నించారు. పెన్నానది తీరం నుంచి జాతీయ రహదారికి టిప్పర్ ఎక్కుతుండగా రోడ్డుపై ఉన్న మట్టి కుంగ డంతో టిప్పర్ బోల్తా పడిందన్నారు. ఇసుక మొత్తం పక్కనే ఉన్న వరి పైరుపై పడడంతో ఇసుక కన్పించకుండా ఇటుక బట్టీల దష్టును వేసి కప్పెట్టినట్లు సమాచారం. ఈ విషయంపై పోలీసులకు అడుగగా తమకు ఎలాంటి సమాచారం అందలేదన్నారు.

# జేసీ పవన్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



**తాడిపత్రి మేజర్ న్యూస్ :**తాడిపత్రి మండల పరిధిలోని గన్నేవారిపల్లి గ్రామపంచాయతీలో ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జెసి పవన్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు భారీగా పాల్గొని కేక్ కటింగ్ జరుపుకున్నారు. అనంతరం జన్మదినం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి గురు మాట్లాడుతూ ఆయన ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని, ఆ భగవంతుని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జగ్గారెడ్డి, వెంకటరమణ, హుస్సేన్ భాష, గణేష్ రెడ్డి, వెంకట శివ, అనిల్, రంగా, మావలి, మహమ్మద్ భాష, తదితరులు పాల్గొన్నారు.




# స్వయం ఉపాధితోనే ఆర్థికాభివృద్ధి : గుమ్మనూరు ఈశ్వర్

**పామిడి, మేజర్ న్యూస్ :** స్వయం ఉపాధితోనే ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుందని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం తనయుడు, టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొ న్నారు. పట్టణంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత బ్యూటీషి యన్, టైలరింగ్ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి కుటుంబ ఆర్థికాభి వృద్ధికి స్వయం ఉపాధి ఎంతో అవసరమన్నారు. మహిళల్లో నైపుణ్యాన్ని వెలికితీసి ఉపాధి అవకాశాలుగా మలచేందుకు ఐసీడీఎస్ మరింత కృషి చేయాలన్నారు. అంగన్వాడీ భవనాలకు స్థలాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం చేపట్టారు. వారికి చీర తాంబులాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ ఢిల్లీశ్వరి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్ పీరా, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

## - జనసేన మండల అధ్యక్షుడు ధనుంజయ



**పామిడి, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జనసేన మండల అధ్యక్షుడు ధనుంజయ పేర్కొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో శుక్రవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సహజ సిద్ధమైన మట్టి వినాయక విగ్రహాలతో పండుగలు జరుపుకోవడం వల్ల పర్యావరణాన్ని కాపాడిన వారమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు 10ప్యాకెట్ల బియ్యం అందజేత



**గుత్తి, మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన బారీ వర్షాలు వరదలు విజయవాడను ముంచేత్తండంతో జనజీవనం స్థంబించిన విషయం తెలిసిందే. వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయార్థం పట్టణంలోని 24వ వార్డు ప్రజలు నాణ్యమైన 10ప్యాకిట్లు బియ్యం అందజేశారు. శుక్రవారం టిడిపి పార్టీ కార్యాలయంలో గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుగుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ అద్వర్యంలో 24 వార్డు ప్రజలు 10 ప్యాకిట్లు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ పకృతి విఫలమై వరదల్లో చిక్కుకొని సర్వం కొల్పోయి బిక్కు బిక్కు మని తినేందుకు తిండిలేక ఉండేందుకు నీడ లేక ప్రాణాలను అరచేతిలో పేట్టుకున్న ప్రజలకు నిత్యావసర సరుకుల్లో భాగంగా బియ్యం అందచేసిన 24వార్డు ప్రజలను అభినందించారు. ఇలాగే ప్రతి ఒక్కరు మానవాదృబలంతో ముందుకు వచ్చి వారి స్థాయిని బట్టి నిత్యావసర అందచేయాలనుకుంటే పార్టీ కార్యాలయంలో అందజేస్తే వాటిని వరద ప్రాంతాలకు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు నాయకులు చికెన్ శీనా, ప్రతాప్, రాజన్న, రాజాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అంకంపల్లి గ్రామ సచివాలయం, అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపీడీవో రామచంద్ర



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అంకంపల్లి గ్రామ సచివాలయం, అంగన్వాడి కేంద్రాలను ఎంపీడీవో రామ చంద్ర శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం నుండి సరఫరా చేసి అన్నిటిని చిన్నపిల్లలకు, గర్భవతులకు బాలింతలకు సక్రమంగా అందించాలని గర్భవతులు బాలింతలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడి టీచర్కు, ఆయాలకు తెలియజేశారు. అనంతరం అంకంపల్లి గ్రామంలో 100రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా హౌసింగ్ సంబంధించిన వివిధ స్టేజిలో ఉన్న వాటిని పూర్తి చేయాల్సిందిగా లబ్ధిదారులకు తెలియజేశారు. అలాగే 2014 - 2019 కాలంలో అసం పూర్తిగా మిగిలిపోయిన ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను కూడా సందర్శించి వాటి ని కూడా పూర్తి చేయవలసిందిగా హౌసింగ్ ఏఈ శివారెడ్డికు తెలపడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, వర్క్ ఇన్స్పెక్టర్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : వైద్యాధికారి శ్రీరామ్



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ఒకటో నెంబరు సచివాలయం పరిధిలో నివాసం ఉంటున్న ప్రజలకు మలేరియా, డెంగ్యూ తదితర విషజ్వరాలపై అవగాహన కల్పించారు. నీటి తొట్లలో ఉన్నటువంటి లార్వాలను తొలగించి నీటితోట్లను శుభ్రపరచుకోవాల్సిందిగా ప్రజలకు అవగాహన గావించారు. పరిసర ప్రాంతంలో అబిట్ రసాయనాన్ని పిచికారి చేశారు. ప్రతి శుక్రవారం నీటితోట్టలను ఖాళీ చేసి ఎండకు ఆరబెట్టి తర్వాత నీరు నింపుకోవాలనని సూచించారు. కత్తి మానుపల్లి గ్రామంలో 104 కార్యక్రమంలో ప్రజలకు మలేరియా పైన డెంగ్యూ పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా ప్రాంతీయ అధికారి శ్రీనివాసులు డాక్టర్ శ్రీరామ్ కుమార్, సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఏఎన్ఎం ప్రమీలమ్మ, మరియమ్మ, ఎం ఎల్ హెచ్ పి వరలక్ష్మి, సబిహా మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్లెం ఘటనలో 8 మందికి రిమాండ్

**డి.హీరేహాళ్ మేజర్ న్యూస్:** మండలంలోని కళ్లెం గ్రామంలో ఈనెల మూడో తేదీన గొడవ పడిన కేసులో కళ్లెం గ్రామానికి చెందిన లోకేష్, మరో 7 మందిని కోర్టు నందు హాజరు పరచగా 14 రోజులు పాటు రిమాండ్ విధించగా, అనంతపురం జైలుకు తరలించడం జరిగిందని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.


# పబ్లిక్ నోటీసు

మేము ఇక్కడ వ్రాసిన ("షెడ్యూల్ ప్రాపర్టీస్") షెడ్యూల్లో మరింత ప్రత్యేకంగా వివరించిన భూమి యజమానుల శీర్షికను పరిశీలిస్తున్నాము. విక్రయం, బదిలీ, మార్పిడి, అసైన్మెంట్, విల్, విడుదల, ఉపసంహరణ, డిక్రీ లేదా ఆర్డర్ ద్వారా షెడ్యూల్ ప్రాపర్టీస్లో లేదా దానిలోని ఏదైనా భాగంలో ఏదైనా వ్యక్తి హక్కు, టైటిల్, దావా, ప్రయోజనం, డిమాండ్ లేదా ఆసక్తిని కలిగి ఉంటే లేదా క్లెయిమ్ చేస్తే ఏదైనా న్యాయస్థానం, భారం, తనఖా, లీజు, తాత్కాలిక హక్కు, ఛార్జ్, నిర్వహణ, లైసెన్స్, బహుమతి, వారసత్వం, అవిభక్త వాటా, స్వాధీనం, సౌలభ్యం, ట్రస్ట్, బిక్వెస్ట్, సబ్ లీజు, అద్దె, ఉప-అద్దె, సెలవు మరియు లైసెన్స్, లిస్ పెండెన్లు , సౌలభ్యం, ఎంపికలు, మొదటి తిరస్కరణ హక్కు లేదా ఏదైనా స్వభావం లేదా ఇతరత్రా లేదా ఎలాగైనా, లేదా ఏదైనా ఒప్పందం కింద, దస్తావేజు, పత్రం లేదా న్యాయవాది యొక్క అధికారం లేదా ఏదైనా అభ్యంతరం/లు ఏ పద్ధతిలో అయినా తెలియజేయడం అవసరం ఈ నోటీసు తేదీ నుండి 10 (పది) రోజులలోపు క్రింద సంతకం చేసిన వారి క్రింద పేర్కొన్న చిరునామాలో దిగువ సంతకం చేసిన వారికి, దానికి మద్దతుగా నోటరీ చేయబడిన/ధృవీకరించబడిన డాక్యుమెంటరీ రుజువు యొక్క నిజమైన కాపీలతో వ్రాతపూర్వకంగా, విఫలమైతే టైటిల్ యొక్క శీర్షిక అని భావించబడుతుంది. షెడ్యూల్ ప్రాపర్టీలు స్పష్టంగా, చెల్లుబాటు అయ్యేవి మరియు విక్రయించదగినవి మరియు షెడ్యూల్ ప్రాపర్టీలపై ఎవరికీ ఎలాంటి హక్కులు, టైటిల్, ఆసక్తి, దావా, డిమాండ్ ఉండవు. సపోర్టింగ్ డాక్యుమెంట్లు లేని ఏవైనా క్లెయిమ్లు స్వీకరించబడవు. దయచేసి మీ కవరుపై ఆంధ్ర ప్రదేశ్, శ్రీ సత్యసాయి అని గుర్తు పెట్టండి.

**షెడ్యూల్ ప్రాపర్టీలు (భూమి యొక్క వివరణ)**

ఆంధ్రప్రదేశ్లోని శ్రీ సత్యసాయి జిల్లా, కనగానపల్లి తాలూకా, మద్దాలచెరువు గ్రామాలు మరియు మరింత ప్రత్యేకంగా క్రింద వివరించబడిన సుమారు 35.91 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్థిరాస్తి యొక్క మొత్తం ముక్క మరియు పార్శిల్:

| స. నెం | గ్రామం / మండలం / జిల్లా | Sy. సంఖ్య. | యజమాని పేరు | మొత్తం పరిధి (ఎకరాలు) |
|---|---|---|---|---|
| 1 | మద్దలచెరువు / కనగానపల్లి / శ్రీ సత్యసాయి | 300-1 | గౌని రామాంజనమ్మ | 5.35 |
| | | 300-2 | చిత్ర ముత్యాలప్ప | 5.16 |
| 2 | | 349-1B/4 | తలారి రాజు | 3.44 |
| | | 349-1B/4 | కొండాపురం చంద్ర కళ | 3.44 |
| 3 | | 380-1B | రొద్దం శివప్ప | 2.27 |
| | | 380-1A | రొద్దం వెంకట లక్ష్మి | 7.75 |
| 4 | | 289-1/A & 289-3C | తలారి చెన్నమ్మ | 1.00 & 3.00 |
| | | 289-1/A & 289-3C | తలారి లింగన్న | 1.50 & 3.00 |
| | | మొత్తం | | 35.91 |

సం/- **ప్రతాప్ పోగులకొండ**, న్యాయవాది, 8-2-120/86/9,303,3వ అంతస్తు, GK టైమ్స్ స్క్వేర్, ఎదురుగా, పార్క్ హయత్ హోటల్ బంజారా హిల్స్, రోడ్ నెం 2, హైదరాబాద్- 500034, తెలంగాణ, మొబైల్ నెం:8074532639, 9885207575
Email: vm305239@gmail.com, prataplawofficehyd@gmail.com



# మట్టి గణపతిని పూజిద్దాం..

## వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి

## అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో మట్టి గణనాథులు పంపిణీ

**అనంతపురం, మేజర్ న్యూస్:** మట్టితో తయారు చేసిన గణనాథు లను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అనంత చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని 50వ డివిజన్‌లో గల నీలిమా సర్కిల్ వద్ద వైసీపీ యువ నాయకులు, పార్టీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో 500 మట్టి గణనాథులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంత చంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించి, నిమర్జనం చేయాలన్నారు. ప్లాస్టాఫారీస్‌తో తయారు చేసిన బొమ్మల వల్ల జల కాలుష్యం అవుతాయన్నారు. ఈ వినాయక చవితి రోజు ప్రజలందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రీన్‌ఆర్మీ అనిల్ కుమార్, నాయకులు నక్కల చంద్రగౌడ్, పురుషోత్తం, ప్రసాద్, వెంకటరమణ ప్రసాద్, మహేశ్, శాషు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టురోడ్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో వినాయక చవితి సంబరాలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం కోర్ట్ రోడ్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తుగా వినాయక చవితి వేడుకలను ఏజీఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు విద్యార్థులకు వినాయక చవితి ప్రాముఖ్యతను వివరించారు. హిందువుల తొలి పండుగ వినాయక చవితి మనము ఏ కార్యక్రమాన్ని చేపట్టిన మొదటి పూజ వినాయకునికి జరిపిస్తాము. మనం చేసే పనులకు విఘ్నం కలగకుండా ఉండాలంటే మనకు వినాయకుని అనుగ్రహం తప్పనిసరి వినాయక చవితి భాద్రపద శుద్ధ చవితి రోజున వస్తుంది ఆ రోజునే వినాయకుడు పుట్టాడని గణాధిపత్యం పలు కథలు ప్రచారంలో ఉన్నాయి ఆ రోజున వినాయకుని విగ్రహమును పూజా మందిరంలో ఉంచి విద్యార్థులు తమ పుస్తకాలను దేవుని సమక్షంలో ఉంచి పూజించడం వల్ల విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉంటారని వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని పిల్లల ఉద్దేశించి తెలిపారు పాఠశాల ఆవరణలో వినాయకుని విగ్రహానికి ఏజిఎం సుబ్బారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ తబస్సుం ఏవో గోపాల్ డీన్ లు అప్పలనాయుడు సిరాజుద్దీన్ అకాడమీ కోఆర్డినేటర్ ఇర్షాద్ ప్రైమరీ ప్రీ ప్రైమరీ ఇన్చార్జులు నీరజ భారతి, మంజుల విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం చెరువును పరిశీలించిన ఆర్డీఓ



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రం లోని శ్రీ రంగ రాయల చెరువును శుక్రవారం ఆర్డీఓ వసంత బాబు,డీఎస్పీ ప్రతాప్ కుమార్ పరిశీలించారు. వినాయక చవితి సందర్భంగా అనంతపురం నగరంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం శింగనమల పాత మరవ వద్ద చెరువుని పరిశీలించారు.గతంలో కూడా ఇక్కడ వినాయక విగ్రహ నిమజ్జనం జరిగినట్లు గుర్తించామని వారు తెలియజేశారు.ఈకార్యక్రంలో అనంతపురం మున్సిపల్ కమిషనర్, శింగనమల తహశీల్దార్ బ్రహ్మయ్య. అనంతపురం తహశీల్దార్ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాలకు ఊపిరి

## - 9 ఏళ్ల తర్వాత ఎన్నికల నిర్వహణ

## - ఓటర్ల జాబితా తయారీయే కీలకం

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** వైసిపి హయాంలో నిర్వీర్యమైన సాగునీటి సంఘాలకు కూటమి ప్రభుత్వం ఊపిరులూదు తోంది. నీటిపారుదల వ్యవస్థలో కీలకమైన ఈ సంఘాల ఎన్నికల నిర్వహణకు కేబినెట్ పచ్చ జెండా ఊపింది. మూడు వారాల్లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. దీంతో సంబంధిత శాఖలు కసరత్తు మొదలుపెట్టాయి. ప్రస్తుతం ఉద్యోగుల బదిలీలతో ఈ ప్రక్రియ కొంచెం ఆలస్యమైనా ఉమ్మడి జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికల సందడి త్వరలో మొదలవ్వనుంది. పంట కాలువల అభివృద్ధి, నీటి సరఫరా తీరు తెన్నులు పర్యవేక్షించడంతో పాటు ఆయకట్టు పరిధిలో ఏ సమస్య వచ్చినా సాగునీటి సంఘాలే బాధ్యతాయుతంగా వ్యవహరించేవి. టిడిపి ప్రభుత్వ హయాంలో 2015లో ఈ సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. నీరు – చెట్టు, ఇతర నిధులతో సాగునీటి వనరులను అభివృద్ధి చేసుకున్నారు. వారి పదవీకాలం పూర్తయిన తర్వాత వైసిపి ప్రభుత్వం మరి ఎన్నికలు నిర్వహించలేదు. దీంతో సాగునీటి వనరుల నిర్వహణ గాడి తప్పింది. పంట కాలువలన్నీ పూడికలతో నిండిపోయి దయనీయంగా మారిపోయాయి. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత తాజాగా నీటి సంఘాల ప్రాధాన్యతను గుర్తించింది. మరలా ఎన్నికలకు ఆదేశాలు ఇచ్చింది.

### పర్యవేక్షణ.. పరిష్కారం:

జలవనరుల శాఖలో క్షేత్రస్థాయి సిబ్బంది లేరు. వీరి స్థానంలో సాగునీటి సంఘాలు కీలకంగా పని చేస్తుండేవి. వాటి సహకారంతో తమ పరిధిలో కాలువలను రైతులే పర్యవేక్షించుకునేవారు. కోతకు గురైన గట్లను పటిష్టం చేసుకోవడం, పూడికల తొలగింపు వంటి సమస్యలను ముందుగానే గుర్తించి బాగు చేసుకునేవారు. గతంలో ఒక్కో సంఘం పరిధిలో రూ. 10 లక్షల నుంచి రూ. 50 లక్షల విలువైన పనులు చేసుకున్నారు. కొన్ని సందర్భాల్లో రైతులే శ్రమదానంతో సాగునీటి సమస్యలకు పరిష్కారం చూ పే. అలాంటి వ్యవస్థను మరలా పట్టాలెక్కించడానికి కూటమి ప్రభుత్వం ముందుకు రావడంతో రైతులు



సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### సంఘాలు ఎన్ని.. సభ్యులు ఎంతమంది?

జిల్లాల వారీగా ఎన్ని ప్రాజెక్టులు, పంట పంపిణీ కాలువలకు కమిటీలు ఉన్నాయి.వాటి కింద ఆయకట్టు విస్తీర్ణం ఎంత అనే వివరాలను పంపించాలని ఇదివరకే ప్రభుత్వం జలవనరు ల శాఖను ఆదేశించింది. హెచ్ ఎల్ సి తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలో 9 సాగునీటి సంఘాలు ఉన్నాయి. పెద్దపొడమల, చిన్న పొడమల, నందలపాడు, దిగుపల్లి, పుట్లూరు, కడవకల్లు, శనగల గూడూరు, తిరుమలాపురం, వేములపల్లి సాగునీటి సంఘాలు ఉన్నాయి. తాజాగా ఎన్నికల నిర్వహణకు కేబినెట్ ఆమోదం తెలపడంతో ఓటర్ల జాబితా పైన అధికారులు దృష్టి సారించారు. వీటిని రెవెన్యూ శాఖ సిద్ధం చేయాల్సి ఉంది. పాత ఓటర్ల జాబితాలో రైతులంతా ఉన్నారా?ఎవరైనా చనిపోయారా? తదితర వివరాలను సేకరించాలి. మృతులు, భూములు లేనివారిని తొలగించాలి. కొత్తగా ఎవరైనా భూములు కొనుగోలు చేసి ఉంటే వారిని ఓటర్ల జాబితాలో చేర్చాల్సి ఉంటుంది. గ్రామస్థాయిలో వీఆర్వోలే ఈ జాబితా తయారీలో కీలకం. ప్రస్తుతం బదిలీల ప్రక్రియ జరుగుతోంది. అది పూర్తయిన తర్వాతనే ఓటరు జాబితా తయారీపై కసరత్తు మొదలుపెట్టే అవకాశం ఉంది.

### వివరాల సేకరణ:

సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రాథమిక సమాచారం కావాలని ప్రభుత్వం ఇటీవల అడిగిందని హెచ్ ఎల్ సి తాడిపత్రి ఏఈ ఫణీంద్ర తెలిపారు. గతంలో ఉన్న వాటికి అదనంగా ఎక్కడైనా సంఘాలు ఏర్పాటు చేయాలా? వద్దా? ఆయకట్టు విస్తీర్ణం వివరాలపై కసరత్తు చేస్తున్నామన్నారు. సంఘాలు ఏర్పాటు అయితే చాలా ప్రయోజనాలు ఉంటాయని ఆయన వివరించారు.

# హోరాహోరీగా దులీప్ ట్రోఫీ



## ఫలితం దిశగా ఇండియా సీ, డీ మ్యాచ్

## తొలి ఇన్నింగ్స్‌లో 168 పరుగులకు ఆలౌట్ అయిన ఇండియా సీ

## రెండో ఇన్నింగ్స్‌లోనూ తడబడ్డ ఇండియా డీ

## లెఫ్టార్మ్ స్పిన్నర్ మనవ్ సుతార్ ధాటికి ఇండియా డీ 206/8

## 5 వికెట్లు తీసిన మనవ్ సుతార్

## అర్ధసెంచరీలో రాణించిన శ్రేయస్స్ అయ్యర్, పడిక్కిల్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** దులీప్ ట్రోఫీలో భాగంగా అనంతపురంలోని ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్ ప్రధాన మైదానంలో జరుగుతున్న ఇండియా సీ, డీ మ్యాచ్ హోరాహోరీగా శుక్రవారం హోరా హోరీగా సాగింది. ఇరు జట్ల బౌలర్లు పోటాపోటీగా రాణిస్తుండడంతో మూడో రోజే ఫలితం వెలువడే అవకాశం కన్పిస్తోంది. శుక్రవారం ఆటముగిసే సమయానికి ఇండియా డీ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 49 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆ జట్టు 202 పరుగుల ఆధిక్యంతో కొనసాగుతోంది.

### రాణించిన ఇంద్రజిత్..ఇండియా సీకి స్వల్ప ఆధిక్యం:

ఓవర్‌నైట్ స్కోర్ 91/4తో ప్రారంభించిన ఇండియా సీ జట్టు 48.3 ఓవర్లలో 168 టరుగులకు ఆలౌట్ అయ్యింది. రెండో రోజు కేవలం 77 పరుగులు మాత్రమే చేసి మిగితా ఆరు వికెట్లను ఇండియా సీ జట్టు కోల్పోయింది. జట్టులో బాబా ఇంద్రజిత్ అర్ధ సెంచరీతో ఆకట్టుకున్నాడు. 149 బంతులు ఎదుర్కొన్న బాబా ఇంద్రజిత్ 9 బౌండరీ సహాయంతో 72 పరుగులు చేశాడు. వికెట్ కీపర్ అభిషేక్ పోరెల్ 34 పరుగులు మాత్రమే చేశారు. ఎక్స్‌ట్రాల రూపంలో 16 పరుగులు వచ్చాయి. ఇండియా డీ బౌలర్లలో పేసర్ హర్షిత్ రాణా 4, అక్షర్ పటేల్ 2, సరాన్ష్ జైన్ 2, అర్షదీప్ సింగ్, ఆదిత్య థాకరే చెరో వికెట్ తీసుకున్నారు.

### ఇండియా-డీ తడబాటు:

ఇండియా డీ జట్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ తడబడింది. ఇండియా సీ లెఫ్టార్మ్ స్పిన్నర్ మనవ్ సుతార్ 5 వికెట్లు తీసి..ఇండియా డీను కట్టడి చేశాడు. 15 ఓవర్లలో 30 పరుగులిచ్చి 5 వికెట్లు తీసుకున్న సుతార్, పడిక్కిల్, శ్రీకర్‌భరత్, సరాన్ష్‌జైన్, అర్ష్‌దీప్ సింగ్, రికీ బుయిాలను పెవిలియన్‌కు పంపాడు. అతనికితోడుగా పేసర్ వైశాక్ రెండు వికెట్లు తీసి రాణించాడు. దీంతో ఇండియా డీ జట్టు ఆటముగిసే సమయానికి 8 వికెట్లు కోల్పోయి 206 పరుగులు చేసింది. క్రీజ్‌లో అక్షర్ పటేల్ 11, హర్షిత్ రాణా 0 ఉన్నారు. జట్టులో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, దేవదత్ పడిక్కిల్ అర్ధ సెంచరీలతో జట్టుకు గౌరవప్రదమైన స్కోర్ నందించే ప్రయత్నం చేసినా..మిగితా బ్యాట్స్‌మెన్‌లు విఫలం కావడంతో డీ జట్టు భారీ స్కోర్ చేయలేకపోయింది. శ్రేయస్ అయ్యర్ కేవలం 44 బంతుల్లో 9 ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 54, పడిక్కిల్ 70 బంతుల్లో 8 బౌండరీల సహాయంతో 56 పరుగులు చేశారు. మరో బ్యాట్స్‌మెన్ రికీ బుయిా 44(5 ఫోర్లు, ఒక సిక్సర్) పరుగులు చేశాడు. ఇండియా డీ జట్టు 202 పరుగుల ఆధిక్యంలో ఉంది.

# వరద బాధితుల కోసం జోలె పట్టిన విలువల బడి విద్యార్థులు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** వరద బాధితులకు సహాయం అందించాలని మండలంలోని విలువలబడి విద్యార్థులు జోలే పట్టి విరాళాలు సేకరిస్తున్నారు. గత కొన్ని రోజులుగా కేరళలోని వాయునాడు, ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ ప్రాంతాల్లో వరద బీభత్సంతో తినడానికి తిండి లేక, తాగడానికి నీరుదొరక్క ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మంటున్న వరదబాధితులకు సహాయం అందించాలని ఎస్ కే (సమాజ క్రాంతి) చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, పర్యావరణ వేత్త లెనిన్ బాబు పిలుపుతో మండలంలో విరాళాల సేకరణ ప్రారంభించింది. మండల వ్యాప్తంగా అన్ని విలువల బడిలో ఉన్న విద్యార్థులు స్వచ్ఛందంగా 37వేల రూపాయల నగదును అందించి, ఆయా గ్రామాల్లో విలువలబడి ఉపాధ్యాయులతో కలిసి గ్రామ ప్రజలతో విరాళాల సేకరణకు శ్రీకారంచుట్టారు. అందులో భాగంగానే మండల కేంద్రమైన కుందుర్పిలో వందలాది మంది విలువలు బడి విద్యార్థులు వ్యాపారా దుకాణాలను సైతం తిరుగుతూ మానవతా దృక్పథంతో వరద బాధితులకు సహాయాన్ని అందించాలంటూ అభ్యర్థిస్తూ విరాళాలను సేకరించారు. సేకరించిన విరాళాలను అనంతపురం జిల్లాకలెక్టర్ ద్వారా వరద బాధితులకు అందిస్తామని ఎస్ కే (సమాజక్రాంతి) చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లేనిన్ బాబు తెలిపారు.






బీసీ గురుకులాల

# అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

**రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్ సవిత**

**రాంపురంలో ఎంజేపీ బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభం**

**అడ్మిషన్లు ప్రారంభించామన్న మంత్రి**

**వచ్చే విద్యా సంవత్సరానికి సొంత బిల్డింగ్ నిర్మిస్తాం... గడిచిన 5 ఏళ్లూ నలిగిపోయిన బీసీ విద్యార్థులు - మంత్రి**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** చంద్రబాబు రాకతో బీసీ విద్యార్థులకు మరోసారి మంచి రోజులు వచ్చాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్ సవిత అన్నారు. పెనుకొండలోని తన స్వగ్రామం రాంపురంలో ఎంజేపీ బాలిక రెసిడెన్షియల్ స్కూల్ ను మంత్రి శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అణగారిన వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వసతితో కూడిన ఉన్నత విద్య అందించాలన్న ఉద్దేశంతో అన్న ఎన్టీ రామారావు సంక్షేమ హాస్టళ్లను ప్రారంభించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలనను సాగిస్తున్న సీఎం చంద్రబాబు సైతం సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి ఏటా భారీ ఎత్తున నిధులు మంజూరు చేశారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న రెసిడెన్షియల్ స్కూళ్లన్నీ టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే ఏర్పడినేవనని అన్నారు. టీడీపీ ప్రభుత్వాల ముందు చూపు వల్ల నేడు ఎందరో బీసీ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. రాయలసీమలో ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం, కర్నూలులో బీసీల సంఖ్యలో ఎక్కువగా ఉందని, విద్యార్థుల సౌలభ్యం కోసం మరో రెసిడెన్షియల్ స్కూల్ అవసరమని సీఎం చంద్రబాబును కోరామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా మరో ఆలోచన లేకుండా చంద్రబాబు పెనుకొండ నియోజక వర్గానికి బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరు చేశారన్నారు.

**గడిచిన 5 ఏళ్లు నలిగిపోయిన విద్యార్థులు :** గడిచిన అయిదేళ్లలో జగన్ రెడ్డి అసమర్థ పాలనతో బీసీ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులతో నలిగిపోయారని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. చిన్న చిన్న మరమ్మతులకు సైతం నిధులు మంజూరు చేయలేదన్నారు. దీంతో బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లో విద్యార్థుల జీవితాలు నరక ప్రాయంగా మారాయన్నారు. నా బీసీలు, నా ఎస్సీలు, నా ఎస్టీలు అని కబుర్లు చెబుతూ జగన్ రెడ్డి, టీడీపీ హయాంలో నిర్మించిన భవనాలకు రంగులు వేయడం తప్ప మరే అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేసి, నిర్మించిన రెసిడెన్షియల్ హాస్టళ్ల భవనాలు 80 నుంచి 90 శాతం పూర్తయ్యాయని, వాటిని కూడా పూర్తి చేయలేని అసమర్థుడు జగన్ అని తీవ్రంగా విమర్శించారు.

**అడ్మిషన్లు ప్రారంభం :** ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే రాంపురం రెసిడెన్షియల్ స్కూల్లో బోధన ప్రారంభిస్తున్నామని, ఇప్పటికే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని మంత్రి సవిత వెల్లడించారు. అనంతరం రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభం సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆమె మాట్లాడారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో తాత్కాలిక భవనంలో రెసిడెన్షియల్ ను ప్రారంభించామని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి సొంత భవనం సిద్ధం చేస్తామని తెలిపారు. నిధులు సిద్ధంగా ఉన్నాయని, అధికారులు స్థలం చూపించగానే భవన నిర్మాణం ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, కృష్ణ మోహన, ఆర్డీఓ, ఎజిఓ రాజేంద్ర రెడ్డి, ఎంజెపి స్కూల్ కన్వీనర్ రమాదేవి, కో కన్వీనర్ సాగర్ ప్రిన్సిపాల్ జమున గారు, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



మంత్రి సవితమ్మతో

# వైసిపి సర్పంచులు భేటీ

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం కు చెందిన వైసిపి సర్పంచులు పెనుకొండలో క్యాంపు కార్యాలయం నందు మంత్రి సవితమ్మతో బేటీ అయ్యారు. పంచాయతీ సంబంధించిన నిధులు మంజూరు చేయాలని, మంత్రిని కలిసి విన్నపించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని సర్పంచుల నిధులను పక్కదారి పట్టించిందని పంచాయతీలకు రావాల్సిన నిధులు నేరుగా పంచాయతీ లకే ఇస్తామని గత ప్రభుత్వం మాదిరిగా నిధులు పక్కదారి మళ్ళించమని, పంచాయతీల అభివృద్ధి ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సవితమ్మ తెలియజేశారు.

పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు

## వినాయక చవితి శుభాకాంక్షలు



**మాజీ ఎమ్మెల్యే దద్దుకుంట**

**అమడగూరు, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజ కవర్గ ప్రజలకు మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి శుక్రవారం వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజక వర్గంలో వినాయక చవితి సందర్భంగా ప్రజలందరూ కుల మతాలకతీతంగా వినాయక చవితిని ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆ గణనాథుని ప్రార్థిస్తున్నట్లు అయన తెలిపారు. ఆ గణనా థుడు ప్రతి ఇంటా సౌభాగ్యలతో విరజివ్వాలని శ్రీధర్ రెడ్డి ఆకాంక్షించారు.

వినాయక చతుర్థి వేడుకలను

## ఆనందంగా జరుపుకుందాం



**ప్రజలకు వినాయక చతుర్థి శుభాకాంక్షలు.. ఎమ్మెల్యే కందికుంట**

**కదిరి, మేజర్ న్యూస్ :** నేడు వినాయక చవితి పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, భోగ భాగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని.. విఘ్నలు తొలగాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆకాంక్షించారు. ప్రజలందరి జీవితాలలో విఘ్నలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని.. గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## ఐఎంఏ తరపున రాష్ట్ర తుఫాన్ సహాయనిధికి రూ.1,10,000 విరాళం

**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలోని స్థానిక ప్రైవేట్ డాక్టర్ల అసోసియేషన్ఐఎంఏ తరపున విజయవాడ వరద బాధితులకు డాక్టర్ల సహకారంతో రూ .1,10,000 చెక్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తుఫాన్ సహాయ నిధికి శుక్రవారం ఇవ్వడం జరిగింది.హిందూపురం ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుప్రవీణ్ చేతుల మీదుగా సైక్లోన్ రిలీఫ్ ఫండ్ కు చెక్కు జారీ చేయడం జరిగింది.




## నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి**

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి నియోజకవర్గ ప్రజలకు నేడు వినాయక చవితి పర్వదినం వేడుకలను ఘనంగా జరుపుకోవాలని, ప్రజలందరికీ వినాయక చతుర్థి శుభాకాంక్షలను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు వినాయకుడి ఆశీస్సులు కలగాలని..విఘ్నలుతొలగిపోవాలని మాజీఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## వినాయక మండపాల కమిటీ సభ్యులకు అవగాహన : సీఐ నరేందర్ రెడ్డి

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** వినాయక చవితి పండగను పురస్క రించుకొని మండలంలోని గ్రామలలో వినాయక మండపాలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం సీఐ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాలు ఏ ర్పాటు క్రమంలో పాటించాల్సిన నియమానిబంధనల గురించి తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా వినాయక నిమజ్జ నంతో పాటు ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రశాంతంగా నిర్వ హించుకోవాలని, కులమతాలు కు అతీతంగా పండగ జరుపుకోవాలన్నారు. మండపాల వద్ద ఎవరైనా నిబంధనలో ఉల్లంఘిస్తే వారి పైన చర్యలు తీసుకుం టామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరాముడు, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుల్లుసత్యనారాయణ,మధు,ఆయాగ్రామాలకమిటీసభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని తహశీల్దార్‌కు సిపిఐ వినతి

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఇనగలూరు గ్రామ పంచాయతీలో రెండు సంవత్సరాలుగా గుడిసెలు ఏర్పాటు చేసుకొని నివాసం ఉన్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని చెప్పి శుక్రవారం తాసిల్దార్ కార్యా లయంలో తాసిల్దార్ రంగనాయకులకు సిపిఐ నాయకులు వినతి పత్రం అంద జేశారు. రెండు సంవత్సరాల నుంచి ఇల్లు స్థలాలు ఇల్లు లేనటువంటి నిరు పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తు న్నారని, వారికి కనీసం నీళ్లుగాని, కరెంటుగాని సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, కావున పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి సౌకర్యాలుకల్పించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనే యులు,మండల కార్యదర్శి చలపతి, రత్న బాయ్, సుధాకర్, రమణ, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఈ అధికారం శాశ్వతం కాదు.. -వంట ఏజెన్సీ నిర్వాహకులు

**వంట ఎజెన్సీ వారిపై దౌర్జన్యం సరికాదు..వంట మనుషుల ఆవేదన**

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 16 సంవత్సరాల నుండి తాము వంట మనుషులుగా వంట ఎజెన్సీ నిర్వహిస్తున్నామని వరలక్ష్మి, కృష్ణవేణి,వెంకటలక్ష్మి,అంజనమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము 2008 నుంచి పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో వంట చేసి పెడుతున్నామని తెలిపారు.అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో పార్టీలు అధికారంలోకి వచ్చినా కూడా తమనీ ఎప్పుడు ఎవరు కూడా ఇబ్బంది పెట్టలేదని అన్నారు.అయితే ఇప్పుడు టిడిపి అధికారంలోకి రాగానే వంట ఎజెన్సీ నిర్వాహకులమైన తమపై కొంతమంది టిడిపి వారు దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని తెలియజేశారు. పది రోజుల నుంచి తమ వద్దకు వచ్చి బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వంట మనుషులుగా దిగి పోవాలని తాము సిఫారసు చేసిన వారు వంట మనుషులుగా వస్తారని బెదిరింపులకు గురిచేస్తున్నట్లు వాపోయారు. ఇప్పటికే స్వీపర్లను,వాచ్ మెన్లను తొలగించారని తెలిపారు.తమ కష్టాన్ని గుర్తించి తమ పనిలో తమనే కొనసాగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు విన్నవించుకున్నారు. కొంతమంది నాయకులు వంట ఎజెన్సీ విడిచిపెట్టకపోతే వదిలే ప్రసక్తే లేదని బెదిరింపులకు దిగుతుండటంతో వంట పని చేయకుండా వెళ్ళిపోతున్నట్లు వంట ఏజెన్సీ మహిళలు కన్నీటి పర్వతమయ్యారు.ఈ అధికారం శాశ్వతం కాదని తమబాధని వారు వ్యక్తం చేశారు.



# జిపిఎస్ ఉన్న వాహనాలకు మాత్రమే ఇసుక పంపిణీ

**-త్వరలో తేదీ ప్రకటించబడుతుంది**
**- ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇకనుంచి నూతన ఇసుక విధానం అమలులో ఉంటుందని, జిపిఎస్ కలిగి ఉన్న వాహనాలకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతించపడుతుందని, త్వరలో ఇసుక రవాణా పంపిణీ చేయు తేదీని కూడా ప్రకటించడం జరుగుతుందని ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక వినియోగదారుల బుకింగ్ రవాణా వ్యవస్థలను మరింత సులభతరం చేస్తున్నామని తెలిపారు. ఇసుకను కేవలం స్టాక్ యాడ్ నుంచి మాత్రమే తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలోని తాడిమర్రి మండలం సీసీ రేవు నందు, ముదిగుబ్బ మండలం పిసి రేవు నందు మాత్రమే ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇసుకను రవాణా చేసే వాహనాలు జిపిఎస్తో అనుసంధానం అయి ఉండాలని తెలిపారు. అలా ఉంటేనే ఇసుక అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుకను పంపిణీ చేస్తామని తెలిపారు. ఇసుక కావలసినవారు ముందుగా ఆన్లైన్లో మాత్రమే అమ్మకాలు జరిపడం జరుగుతుందని ప్రతిరోజు నిర్దిష్ట సంఖ్య ప్రకారం మాత్రమే ఇసుక ఇవ్వబడుతుందని తెలిపారు. మోటార్ ట్రాన్స్పోర్ట్ అక్ట్ ప్రకారం ఇసుకను అనుమతిస్తామని ఇసుక బుకింగ్ సచివాలయ ఉద్యోగులచే రెండు షిఫ్టులలో జరుగుతుందని తెలిపారు. డంపింగ్ పాయింట్ వద్ద సంబంధిత అధికారులు పోలీసులు ఉంటారని తెలిపారు. అక్రమంగా ఇసుక తరలించకుండా రాళ్ల అనంతపురం, గరిసెలపల్లి ల వద్ద చెక్పోస్టులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇసుక తీసుకునే చోట పార్కింగ్ సౌకర్యం కూడా చేయడం జరిగిందని, వరుస సంఖ్యలో వాహనాలు మాత్రమే పంపించడం జరుగుతుందని తెలిపారు. స్టాక్ యాడ్ వద్ద మండల సర్వేయర్లు ఉంటారని తెలిపారు. ఇసుక రవాణా వద్ద, పాయింట్ వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఉంటాయని తెలిపారు. కావున ప్రభుత్వం జారీ చేసిన మేరకు ఇసుక అవసరాల ఉన్నవారు చట్టపరంగా తాము నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారమే ఇసుక పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఇసుక వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మట్టి విగ్రహాలు పంపిణీ



**ధర్మవరం మేజర్ న్యూస్:** కుమ్మరి యువసేన ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి ప్రధాన నాయకులకు మట్టి విగ్రహాలు అందజేసినట్లు అధ్యక్షులు కానిండ్ల రాఘవేంద్ర ప్రజాపతి పేర్కొన్నారు. ధర్మవరం నియోజవర్గ కుమ్మరి యువసేన పాలకమండలి సభ్యులు టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ బిజెపి ఇన్చార్జి కే హరిష్ జనసేన ఇంచార్జ మధుసూదన్ రెడ్డి లను కలిసి మట్టి వినాయకులని అందజేసినట్లు వారి పేర్కొన్నారు. కార్యక్రమంలో మదనపురి మహేష్ ప్రజాపతి కార్యదర్శి రంగనాథ్ ప్రజాపతి కోశాధికారి కానిండ్ల నాగరాజు ప్రజాపతి మరియు రాప్తాడు దామోదర తిప్పయ్య మదనపురి నగేష్ ప్రజాపతి కొండయ్య కుమ్మర కుల పాలకమండలి పాల్గొన్నారు. అనంతరం నియోజక వర్గ ప్రజలకు శుభాకాంక్షలు అందజేశారు.

# హెూరా హెూరీగా క్రికెట్ పోటీలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి మైదానంలో జరుగుతున్న అటల్ బిహారి వాజ్ పాయ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు హెూరాహెూరీగా సాగుతున్నాయి. శుక్రవారం జరిగిన ఐదు మ్యాచుల్లో పది జట్లు పాల్గొన్నాయి. మొదటి మ్యాచ్ బిగ్ డాడీ ధర్మవరం కి ఎలెవన్ లగాన్స్ మధ్య జరిగగా బిగ్ డాడీ ధర్మవరం మీద ఎలెవన్ లగాన్స్ 7 వికెట్ల తేడాతో గెలుపొందారు.

రెండవ మ్యాచ్ రొద్దం టీం కి ఆర్కే 11 టీం కి మధ్య జరగగా ఆర్కే 11 టీం మీద రొద్దం టీం 51 యొక్క పరుగుల తేడాతో గెలుపొందింది. మూడవ మ్యాచ్ రొల్ల టీచర్స్ టీం కి స్పార్టనస్ టీం మధ్య జరిగగా రొల్ల టీచర్స్ మీద స్పార్టనస్ టీం 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. నాలుగవ మ్యాచ్ ఎగ్ రైస్ పిటిపి టీం కి ధర్మవరం వన్ టౌన్ పిసి కి మధ్య జరగగా ధర్మవరం వన్ టౌన్ పిసి మీద ఎగ్ రైస్ పిటిపి టీం 13 పరుగుల తేడాతో గెలుపొందింది. ఐదవ మ్యాచ్ పోట్లమర్రి టీం కి ధర్మవరం కట్టే కింగ్స్ టీం మధ్య జరిగగా పోట్లమర్రి టీం మీద ధర్మవరం కట్టే కింగ్స్ టీం 27 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ ఐదు మ్యాచుల్లో తభ ప్రతిభను చూపిన ఎలెవన్ లగాన్స్ బుట్ట బాబు, రొద్దం రాజేష్, స్పార్టనస్ సోము శేఖర్, ఎగ్ రైస్ పిటిపి పి భరత్, ధర్మవరం కట్టే కింగ్స్ పెద్దన్న అనే ఐదుగురు ఆటగాళ్లకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ కార్యక్రమంలో మంత్రి గారి కార్యాలయ సిబ్బంది హరీష్, బిజెపి నాయకులు సాకే ఓబులేసు డి చెర్లోపల్లి నారాయణస్వామి, అంబటి సతీష్, ఎర్రజోడు లోకేష్, జింక చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సత్య నిర్ధారన్‌కు మదర్‌థెరిసా అవార్డు

**-ఈ అవార్డు పేద ప్రజలకే అంకితం**
**- డాక్టర్ సత్య నిర్ధారన్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని డాక్టర్ సత్య నిర్ధారణ గత పది సంవత్సరాలుగా రెడ్ క్రాస్ సొసైటీలో విశేష సేవలు అందించినందున, కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని సోమల రాజు ఫౌండేషన్ 12 వ వార్షికోత్సవం సందర్భంగా వారికి మదర్ తెరిసా అవార్డు లభ్యం కావడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సత్య నిర్ధారణ మాట్లాడుతూ తాను పట్టణములో వైద్య, విద్య, తదితర వాటిలో పేద ప్రజలకు వివిధ సేవలు చేయడం జరిగిందన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో నాకు మాత్రమే ఈ అవార్డు రావడం నిజంగా అభినందించేదగ్గ, సంతోషించదగ్గ విషయమని తెలుపుతూ ఈ అవార్డు పేద ప్రజలకే అంకితం అని తెలిపారు. తదుపరి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో 110 మందికి ఈ అవార్డు లభ్యమయిందని తెలిపారు. ఈ అవార్డును ఈనెల 14వ తేదీ శనివారం బెంగళూరు జక్కరు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సముదాయ భవనంలో జాతీయ అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో తాను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా గత 30 సంవత్సరాలుగా ఎన్జీవో లతో ధర్మవరం వృద్ధుల కోసం దివ్యాంగుల కోసం దీర్ఘకాలిక బాధితుల కోసం 1,20,000 మందికి ఉచిత వైద్య సేవలను అందించడంతోపాటు వైద్య శిబిరాలను కూడా తాను నిర్వహించడం జరిగిందని తెలిపారు. 1600 మంది చే పది రక్తదాన శిబిరాలు, గత పది సంవత్సరాలుగా 20 అవార్డులు అందుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా జి రసం సభ్యుడిగా, సాహితీ కార్యక్రమాలు చార్వక కార్యకర్తగా, వాయిస్ ఆఫ్ చార్వక ఉపసంపాదకులుగా బాధ్యతలను నిర్వర్తిస్తున్నానని తెలిపారు. ఈ అవార్డు పట్ల రెడ్ క్రాస్ పలు సీనియర్లు, జూనియర్లు, విద్యావేత్తలు, అధికార, అనధికారులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మూగ జీవాలను కంటైనర్‌లో తరలిస్తున్న వైనం

**-పశువుల అక్రమ రవాణాపై సీఐ ఉక్కుపాదం**
**-కంటైనర్‌లో 41 పశువులను తరలిస్తున్న వైనం -కేసు నమోదు**





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మానవత్వం విడిచి అక్రమ సంపాదనే ధ్యేయంగా మూగజీవాలను మేత నీళ్లు లేకుండా ఒకే కంటైనర్ వాహనంలో తాళ్ళతో బంధించి, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు కసాయికి తరలిస్తుండగా గోరంట్ల సీఐ బోయ శేఖర్ వాహనాన్ని సీజ్ చేసి, పశువులను గోషాలకు తరలించారు. గోరంట్ల సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు గుడిబండ నుండి గోరంట్ల మీదుగా కేరళ తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా కేఏ 55 ఏ 0224 నంబరు గల కంటైనర్ వాహనంలో 29ఎనుములు, 4 ఎద్దులు, రెండు 2 దూడలు, 6 ఎనుము దూడలు, మొత్తం 41 పశువులను శుక్రవారం ఉదయం 10-30 గంటల ప్రాంతంలో తరలిస్తుండగా సమాచారం అందుకున్న సీఐ శేఖర్ సిబ్బందితో గోరంట్ల మండలంలోని కొండాపురం క్రాస్ వద్ద వాహనాన్ని సీజ్ చేసి గోరంట్ల పోలీస్ స్టేషన్ తరలించారు, అదేవిధంగా తుంకూరు వద్ద గల గోశాలకు తరలించినట్లు తెలిపారు. అలాగే కంటైనర్ లారీ వాహన యజమాని గుడిమండకు చెందిన ఈడిగ మంజునాథ్ మరియు డ్రైవర్ చాకు పరం బెల్ వయనాడు జిల్లా కేరళ కు చెందిన డ్రైవర్ యాసిన్ లపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని, అక్రమంగా కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు కసాయి వాటికి తరలిస్తున్న వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఘనంగా మాజీ మంత్రి రామచంద్రారెడ్డి జయంతి

**-నివాళులర్పించిన మంత్రి సవిత**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** మండలంలో కొండంపల్లి గ్రామంలో కీర్తిశేషులు మాజీ మంత్రి ఎస్ రామచంద్ర రెడ్డి జయంతి ఉత్సవాలు ఘనంగా శుక్రవారం జరిగాయి. కార్యక్రమంలో భాగంగా రామచంద్ర రెడ్డి కుమార్తె రాష్ట్రమంత్రి ఎస్ సవిత పాల్గొన్నారు. నిరాడంబరుడు రాష్ట్ర మంత్రిగా ఎంపీగా మంత్రిగా, ఎన్నో ఉన్నతమైన పదవులో పనిచేసి తెలుగుదేశం పార్టీకోసం ఆయన ఎంతో కృషి చేశారని మంత్రి సవితమ్మ ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నివాళులర్పించారు.

# విద్యార్థులకు నైపుణ్యంపై అవగాహన

**-విద్యార్థులు జీవన నైపుణ్యాలను పెంచుకోవాలి.. ఆర్డిటి ఏ టి ఎల్ పద్మావతి**



**రామగిరి మేజర్ న్యూస్ :** విద్యార్థులు జీవన నైపుణ్యాలను పెంచుకోవాలని ఆర్డిటి ఏటిఎల్ పద్మావతి పేర్కొన్నారు .శుక్రవారం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ పై అవగాహన సదస్సును ఏర్పరిచారు. ఈ సమావేశంలో విద్యార్థులకు మంచి నడవడిక జీవన నైపుణ్యాల గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం ఆర్డిటి సిబ్బంది ధనలక్ష్మి మరియు నరసింహులు అవగాహనను కల్పించారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ సౌమ్య లతా సి ఓ లు లక్ష్మీ గీత తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీని కలిసిన మున్సిపల్ కమిషనర్



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథిని పెనుకొండ పట్టణంలోని ఎంపీ కార్యాలయం నందు పెనుకొండ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ కమీషనర్ వెంట మేనేజర్ లక్ష్మీనారాయణ, ఆర్ఐ రవి, ఎడి శివ శంకర్ నాయక్ తదితరులు కలరు.

# ఘనంగా నందమూరి మోక్షజ్ఞ జన్మదిన వేడుకలు..

**హిందూపురం మేజర్ న్యూస్:** శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ జన్మదిన వేడుకలు శుక్రవారం నాడు ఎమ్మెల్యే కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అదేవిధంగా టౌన్ వైడ్ ఎన్.బి.కె ఫ్యాన్స్ ఆధ్వర్యంలో తారక రామ సర్కిల్ నందు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టి ఆనందాన్ని పంచు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందాల కథానాయుడు అభిమాన ప్రజానాయకుడు నందమూరి బాలకృష్ణ తనయుడు గా నందమూరి మోక్షజ్ఞ త్వరలోనే తాత నాన్న ల వారసత్వాన్ని పునికిపుచ్చుకొని సినీరంగ ప్రవేశించి తెలుగు ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందాలని ఆకాంక్షించారు . నందమూరి తరంలో మరో హీరో రాబోతున్నాడని అతనికి దేవుడు ఉజ్వల భవిష్యత్ ప్రసాదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు వడ్డే అంజనప్ప పట్టణ అధ్యక్షులు డి.ఈ రమేష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి షఫీఉల్లా, ఆల్ ఇండియా ఎన్.బి.కె ఫ్యాన్స్ కన్వీనర్ నంబూరు సతీష్, టౌన్ వైడ్ ఎన్.బి.కె ఫ్యాన్స్ అధ్యక్షుడు బండారు బాలాజీ,



ఉపాధ్యక్షుడు హెచ్ ఎన్ రాము, టీడిపి పట్టణాధ్యక్షులు డి ఈ రమేష్ కుమార్ , రాష్ట్ర బిసి మహిళా తెలుగు రైతు కార్యదర్శులు అమర్నాథ్, పరిమళ, నారాయణ రెడ్డి ,కౌన్సిలర్లు రాఘవేంద్ర ,అంజలి రెడ్డి, ఇర్షాద్, అహ్మద్, ఆయూబ్, సునీతా రెడ్డి, లీగల్ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు శివ శంకర్ , నాగేంద్ర, మహిళా అధ్యక్షులు విజయలక్ష్మి, రాష్ట్ర అంగన్వాడీ రాష్ట్ర కార్యదర్శి వెంకటలక్ష్మీ , తెలుగు మహిళా అధ్యక్షులు విజయలక్ష్మి , రమేష్, సంపత్ కుమార్, నారాయణ స్వామి, శ్రీనివాసులు, ఎన్.బి.కె నాగేంద్ర, దివాకర్ ,ఆది, నాయకులు వెంకటేష్ , శ్రీనివాసరెడ్డి , వెంకట రమణ ,భాషా, అమీన్ , రవీంద్ర నాయుడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ సభ్యులకు ఘన సన్మానం

**సగర ఉప్పర కమ్యూనిటీ భవనానికి కోటి రూపాయలు నిధులు**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథికు శుక్రవారం ఉప్పర, సగర కులస్తులు ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమందేపల్లి మండల కేం ద్రంలో ఉప్పర/సగర కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావము నుండి వెనుకబడిన తరగతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని, గతంలో వినుకొండ నియోజకవర్గములో వెనుకబడిన తరగతుల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని గుర్తు చేశారు. ఇంతకు ముందు కురుబ, వాల్మీకి కులస్తుల కళ్యాణ మండపాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. ప్రతి కులస్థులు తమ సమస్యలు చర్చించేం దుకు ఒక వేదిక కావాలని, అది ఒక కళ్యాణ మండపం అయితే వారికి అన్ని విధాలుగా ఉపయోగ పడుతుందని చెప్పారు. ఉప్పర/సగర సంఘానికి తన నిధుల నుంచి కోటి రూపాయలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉప్పర/సగర కుల సంఘ నాయకులు బి కే పార్థసారథి కి సదా ఋణపడి ఉంటామని, తెలుగుదేశం పార్టీ వెన్నంటు ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పర/సగర నియోజకవర్గ నాయకులు గోపాల్, శేఖర్, రామచంద్రప్ప, నల్లప్ప, గంగప్ప, ఆదినారాయణప్ప, నాగప్ప, కొల్లప్ప, కొండప్ప, కుళ్లాయప్ప, పెనుకొండ నియోజకవర్గ ఉప్పర/సగర కులస్తులు పాల్గొన్నారు.



## గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కుటాలపల్లి గ్రామానికి చెందిన మౌనిక, శంకర్ రెడ్డి ల శుక్రవారం నూతన గృహ ప్రవేశానికి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నే మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని నైవేద్యాన్ని స్వీకరించి కుటుంబ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే ముచ్చటించి యోగక్ష మాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతిని ధులు, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**- హాజరైన రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్.**



**మడకశిర,మేజర్ న్యూస్:** కిసాన్ మోర్చ రాయసీమ జోనల్ అధ్యక్షుడు చంద్రశేఖర్ అధ్వర్యంలో శుక్రవారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. స్థానిక పట్టణం లోని సుకన్య వైద్యశాల వద్ద మండల అధ్యక్షుడు నారాయనప్ప ఆధ్వర్యం లో మండల పరిధిలోని రైతు లతో కలసి వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ హాజరు అయ్యారు .అనంతరం ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోడీ యొక్క దేశ గొప్పతనం గురించి రైతులకు కేంద్రం నుండి అందే పథకాల గురించి ఆయన వివరించారు. కిసాన్ సన్మాన్ ద్వారా ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రెండు వేల రూపాయలు చొప్పున ప్రతి రైతుకు అకౌంట్లో వేస్తూన్నారని, రైతులకు సబ్సిడీ ధరలకు ట్రాక్టర్లు ,యూరియా కాంప్లెక్స్, ఏరువులను అందిస్తున్నారని ఆయన తెలిపారు .దేశం రైతులు బాగుండాలంటే బిజెపి పార్టీని బలపరిచే విధంగా సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టాలి అని చంద్ర శేఖర్ తెలిపారు. కార్యక్రమం లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కొంత మంది రైతులకు సభ్యత్వం ఇవ్వడం జరిగిందని చంద్ర శేఖర్ తెలిపారు. ఈకార్యక్రమములో మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి విక్టోరియా రాణి, కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా,మండల అధ్యక్షుడు నారాయణ ప్పా,రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ మహిళలకు ఉచిత పౌష్టికాహారం ఏర్పాటు



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ దాదాపు 75 మంది మహిళలకు ఉచితంగా పౌష్టికాహారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ మిత్రమండలి పాల్గొన్నారు.

## పౌష్టికాహార మాసోత్సవాలు



**కదిరి, మేజర్ న్యూస్ :** పౌష్టికాహార మాసోత్సవాలను శుక్రవారం పట్టణంలోని గొల్లవారి మండపం సెక్టార్ పరిధిలోని చావడి వెనుక వైపున ఉన్న ఉర్దూ స్కూల్ నందు నాలుగు సెంటర్ల ( పాత కుమ్మర వీధి జొన్నావేదికల్లంగిడి వీధి గొల్లవారి మండపం) పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక ముఖ్యఅతి థిగా హాజరయ్యారు. అనంతరం సిడిపిఓ రాధిక మాట్లాడుతూ గర్భవతులు, బా లింతలు రక్తహీనత బారిన పడకుండా, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం వంతులుగా ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికాహారం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందజేస్తున్న ట్లు వివరించారు. లబ్ధిదారులకు కోడిగుడ్లు, పాలు, బాలామృతం అందిస్తున్నట్లు వివరించారు. వీటితో తోపాటు ఆకుకూరలు తీసుకోవడం వల్ల గర్భవతులు, బాలిం తలు పౌష్టికాహార లోపం సమస్య ఏర్పడదని వివరించారు. అంగన్వాడి కార్యకర్తలు వారి వారి సెంటర్ల పరిధిలో లబ్ధిదారులకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని వారికి సైతం తెలియజేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలకు లబ్ధిదారులు వచ్చి తమకు ప్రభుత్వం నుంచి అందజేస్తున్న కోడిగుడ్లు పాలు ఇతరత్రా సరుకులను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, ఇంచార్జ్ ఇందిరమ్మ , రాములు, అంగన్వాడి కార్యకర్తలు మాధవి, సాయి లక్ష్మి,సమీనా, భాను, ఆయాలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయుల క్రీడా పోటీల ఫ్లెక్సీ ఆవిష్కరణ

**కదిరి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవ సంబరాల్లో భాగంగా శుక్రవారం పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు వివిధ రకాల క్రీడా పోటీలు త్రో బాల్ షాట్ పుట్, టెన్ని కాయిట్, స్పీడ్ వాక్, షటిల్ నిర్వహించి, ఆపై గెలుపొందిన విజేతలకు బహుమ తులు ప్రధానోత్సవం చేయడం జరుగుతుం దని తెలిపారు.




మహిళఉపాధ్యాయులు ఈ క్రీడా పోటీలలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కోశాధికారి డి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి చెన్నూర్ తాహెర్ వలి, వైవి సుబ్బారెడ్డి పిలుపుని చ్చారు. ఈ సందర్భం గా ఫ్లెక్సీ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో వ్యాయామ ఉపాధ్యాయులు యశోద, సుజాత, ఉపాధ్యాయులు రాణి, లక్ష్మీ ప్రసన్న, ప్రత్యూష, ఆయేషా, మానస, అరుణ, సునీత, రమాదేవి, పుష్పావతి, షకీలా, రుక్సానా, సృజన, అనురాధ, మధు సూదన్, భార్గవ, సంతోష్ ,ఆజం భాష, హనీఫ్, నిత్యానంద రెడ్డి, రాంప్రసాద్ నాయక్ పాల్గొన్నారు.

## నల్లమాడలో పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజ కవర్గ శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి భర్త, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తనయుడు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి జన్మదిన వేడుక లను శుక్రవారం నల్లమాడలో తెదేపా నాయకులు మండల కన్వీనర్ మైలేజ్ శంకర్ ఇంటి వద్ద ఘనంగా నిర్వహించారు. సందర్భంగా నే కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని వారుఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ మైలే శంకర, మైలే రామచంద్ర, సలాం ఖాన్, బుట్టి నాగ భూషణనాయుడు, అబ్బాస్ ఖాన్, కుట్టాలపల్లి, శివారెడ్డి, మహ మ్మద్ రఫీ, శ్రీరాములు, కేశవరెడ్డి, గన్ రెడ్డి,చెన్నారెడ్డి, రవీంద్ర, డీలర్ శంకర, రామాంజి, మహేంద్ర, నాయక్, టోపీసాబ్, నరసింహులు, ఐటీడీపీనాయకులు మహేష్,నరసింహులు, తదితర నాయకులు ఉన్నారు.

### శుభాకాంక్షలు తెలిపిన తెదేపా నాయకులు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కుమారుడు పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి జన్మదిన శు భాకాం క్షలు నల్లమాడ తెదేపా నాయకులు అనంతపురంకి ఉత్తమ రెడ్డి, మహమ్మద్ రఫీ, సలాం ఖాన్, రమణారెడ్డి, కాళిదాసు రెడ్డి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పల్లె వెంకటకృష్ణారెడ్డిని పూ లమాలలు దృశ్యా లులతో ఘనంగా సత్కరించారు. పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మల్లీ సింధూర రెడ్డి భర్త వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలను అనంత పురంలోని ఆయన కళాశాలలోనే ఘనంగా నిర్వహించు కున్నట్లు నాయకులు తెలిపారు.

## రెండు రోజులపాటు ఇసుక సరఫరా నిలిపివేత : ఏడి రామ్మోహన్ రావు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** వినాయక చవితి పండుగ సందర్భంగా స్థానిక ఇసుక రీచ్ లో మెయింటెనెన్స్ పను లు చేపట్టడం వలన మండల పరిధిలోని కొడవండ్లపల్లి ఇసుక రీచ్ నందు శని, ఆది వారాలలో ఇసుక సరఫరాను తాత్కా లికంగా నిలిపివేసి నట్లు మైన్స్ ఏడి రామ్మోహన రావు తెలిపారు. తిరిగి సోమవారం నుండి యధావిధిగా ఇసుక సరఫరా చేపట్టడం జరుగుతుందని ఏడి పేర్కొన్నారు. పెద్ద చిగుళ్ల రేవు, చిన్న చిగిళ్లరేవు స్టాక్ పాయింట్ల వద్ద సోమవారం నుండి ఇసుక సరఫరా జరుగుతుందన్నారు. వినియోగదారులు రవాణా వాహన దారులు వీటిని గమనించి సహకరించాలని కోరారు.

# కదిరిలో వినాయక చవితి సందడి





**-పెద్ద పెద్ద వినాయక ప్రతిమ కొనుగోలు చేసి గ్రామాలకు తరలింపు**
**- పూజా సామాగ్రి కొనుగోళ్ల లో పట్టణవాసులు**
**- పట్టణ వాసులతో పెక్కిరిసిన కేవలం దేవలం బజారు, ప్రధాన కూ**
**- నేడు వినాయక చవితి వేడుకలు**

**కదిరి, మేజర్ న్యూస్ :** వినాయక చవితి పర్వదినం (నేడు) సందర్భంగా పట్టణంలోని పెద్ద ఎత్తున సందడి వాతావరణం నెలకొంది. తెలుగు ప్రజలు వినాయక చవితి పండుగ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకుంటారు. తెలుగు ప్రజల మొదటి పండుగ వినాయక చతుర్థి అని, అన్ని దేవుళ్ళ కన్నా వినాయకుడి మిన్నగా ప్రజలు భావించి విగ్నేశ్వరుడికి పూజలు చేసి తమ కోర్కెలను నెరవేర్చాలని భక్తులు ఆరాధిస్తారు. పండుగ సందర్భంగా శుక్రవారం పూజా సామాగ్రి కొనుగోలు చేసేందుకు పట్టణవాసులు నిమగ్నమయ్యారు. కదిరి పట్టణ సమీపంలోని గ్రామాల ప్రజలు సైతం పట్టణానికి చేరుకొని పూజా సామాగ్రిని కొనుగోలు చేశారు. గ్రామాల వాసులు పట్టణంలో పెద్ద పెద్ద వినాయక విగ్రహ ప్రతిమలను కొనుగోలు చేసి డాక్టర్ల ద్వారా గ్రామాలకు తరలించారు. అలాగే పట్టణవాసులు ఇళ్లలో పూజల నిర్వహించు కునేందుకు చిన్నచిన్న వినాయక విగ్రహ ప్రతిమలను కొనుగోలు చేయడం జరిగింది. అలాగే పట్టణంలోని దేవలం బజార్, చౌక్, జీవి మాని కూడలి వేమారెడ్డి సర్కిల్ తో పాటు పలు కూడళ్ళ లో పట్టణ వాసులు గ్రామాల వాసులు లతో ట్రాఫిక్ సమితి సైతం ఏర్పడింది. వినాయక చతుర్థి సందర్భంగా పూజా సామాగ్రి అయిన ఎలక్కాయలు, చెరకు గడలు, మామిడి ఆకులు, పిండిపూత, పూలు, పండ్లు, కొబ్బరికాయలు, తదితరాలను స్వామివారికి నైవేద్యంగా నుంచి పూజలు నిర్వహిస్తారు. వీటి కొనుగోలు చేసేందుకు పట్టణ వాసులు ఎగబడ్డారు. శుక్రవారం ఉదయం నుండి రాత్రి వరకు వివిధ కూడల్లు ప్రజలో రద్దీగా మారింది. ధరలు విపరీతంగా ఉన్న కూడా పండుగ సందర్భంగా తప్పనిసరిగా కొనుగోలు చేస్తున్నామని పలువురు పట్టణవాసులు పేర్కొన్నారు. వినాయకుడి విగ్రహాల ఏర్పాటుతో పట్టణంలో పెద్ద ఎత్తున చతుర్థి వేడుకలు నిర్వహించుకునేందుకు ప్రజలు సంసిద్ధమయ్యారు. అలాగే పలువురు రాజకీయ పార్టీ నాయకులు గ్రామాలకు చెందిన ప్రజలకు వినాయక విగ్రహ ప్రతిమలను కొనుగోలు చేసేందుకు ఆర్థిక సాయం చేయడం అందించడం జరిగింది. ఏది ఏమైనా ఏడాది వినాయక చతుర్థి పండుగను కుటుంబ సభ్యుల మధ్య జరుపుకునేందుకు సిద్ధమవడం జరిగింది.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లా
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం,
గుంతకల్లు రూరల్, ,
ఎన్‌పి కుంట, గాండ్లపెంట, తలుపుల,
విడపనకల్లు, వజ్రకరూరు, అమరాపురం,
రొళ్ల, గుడిబండ, అగళి







# రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించండి

**-ప్రభుత్వం 80శాతం సబ్సిడీతో విత్తనం అందిస్తోంది**
**-రైతులు సాగు చేసిన ప్రతి పంటను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి**
**-రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**
**-చెన్నేకొత్తపల్లిలో ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ ప్రారంభించిన సునీత**

**చెన్నేకొత్తపలి,మేజర్ న్యూస్** వర్షాభావంతో వేరుసెనగ పంట సాగు చేసుకోని రైతులంతా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ప్రభుత్వం 80శాతం సబ్సిడీతో విత్తనం అందిస్తున్నట్టు తెలిపారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో ఇవాళ విత్తన పంపిణీని ఆమె ప్రారంభించారు. వ్యవసాయశాఖ అధికారులతో కలిసి ఆమె రైతులకు స్వయంగా విత్తనాన్ని అందజేశారు. విత్తన నాణ్యతను కూడా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఈ ఏడాది సకాలంలో వర్షాలు కరవక చాలా మంది రైతులు వేరుసెనగ విత్తనం సాగు చేయలేదన్నారు. కొంత మంది సాగు చేసినా వర్షాలు లేక ఇది ఎండిపోయిందన్నారు. అందుకే ప్రభుత్వం సబ్సిడీపై ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం విత్తనం అందిస్తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులకు ఉలవలు, పెసలు, జొన్నలు, అలసందలు 80శాతం సబ్సిడీపై ఇస్తోందన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలోని 13 రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రతి పంచాయితీలోను విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో42వేల ఎకరాలకు గాను 16వేల ఎకరాలు మాత్రమే పంటలు సాగు చేశారు. తక్కిన 26వేల ఎకరాలకు ఈ ప్రాత్యామ్నాయ విత్తనం ఇచ్చి రైతులకు సహకారం అందిస్తున్నామన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో 720 క్వింటాళ్ల అలసంద, 2099 క్వింటాళ్ల పెసలు, 15221 క్వింటాళ్ల ఉలవలు, 225 క్వింటాళ్ల జొన్నలు ఇలా మొత్తం 18వేల 265 క్వింటాల్ల విత్తనం ప్రభుత్వం సిద్ధంగా ఉంచినట్టు చెప్పారు. వేరుసెనగ సాగు చేయని రైతులకు ఈ విత్తనం ఉపయోగపడుతాయన్నారు. రైతులు సాగు చేసిన ప్రతి పంటను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని.. అప్పుడే వారికి క్రాప్ ఇన్సూరెన్స్, ఇన్పుట్ సబ్సిడీలు వర్తిస్తాయన్నారు. ఈ సంవత్సరం నుంచి రైతులకు ఇన్సూరెన్స్ ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి ప్రతి మంగళవారం, బుధవారం అధికారులు ప్రతి పంచాయతీలోను పర్యటించి వారి శాఖల పథకాలను వివరించి పొలాలను సందర్శిస్తారన్నారు. వచ్చే 5సంవత్సరాలలో మండల, జిల్లా స్థాయి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని ప్రతి సంవత్సరం 15శాతం వారి శాఖల పురోగతిని పెంచేలా చూస్తామని సునీత వివరించారు. రైతుకు ఏ కష్టం వచ్చినా ఈ ప్రభుత్వం కచ్చితంగా అండగా ఉంటుందని సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉదయ్ కుమార్, తెదేపా మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, మాజీ ఎంపీపీ అంకె అమరేంద్ర, మాడెం సూర్యనారాయణ రెడ్డి,బెస్త నాగార్జున, కోళ్ళు సూరి, గంగన అమరేందర్ రెడ్డి, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విజయవాడ వరద బాధితులకు సేవలు అందిస్తాం

**- పట్టు చీరల తయారీ వ్యాపార సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితులకు అన్ని విధాలుగా తమ సహాయ సహకారాలను అందిస్తామని పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి, ఉపాధ్యక్షులు పోలా ప్రభాకర్, నీలూరి శ్రీనివాసులు, కోశాధికారి కాలవల మురళీధర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా విజయవాడ పట్టణాన్ని వరదలు ముంచెత్తి వందల సంఖ్యలో మనుషులు పశువులు ఇబ్బంది పడడం జరిగిందని, అంతేకాకుండా వరద సమయంలో పదుల సంఖ్యలో మనుషులు ప్రాణాలు కూడా కోల్పోవడం జరిగిందని తెలిపారు. ఎంత డబ్బు ఉన్నా, వరద వచ్చిన పరిస్థితిలో మనుషులందరూ ఒక్కటే అన్న ఆలోచనతో వరద బాధితులకు తాము సహాయ సహకారాలు తప్పక అందిస్తామని, ఈ నెల 14వ తేదీన వ్యాపారస్తుల తో అత్యవసర సమావేశాన్ని నిర్వహించి ధన రూపేన, ధాన్యము రూపేనా, వస్తు రూపేనా స్వీకరించి, వరద బాధితులకు పంపిణీ చేయడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు. కావున వ్యాపారస్తులందరూ కూడా ఏకధాటితో విజయవాడ వరద బాధితులను ఆదుకోవలసిన బాధ్యత అందరి మీద ఉందని వారు తెలిపారు. సమావేశం రోజున వ్యాపారస్తులందరూ కూడా తమకు తోచిన సహాయ సహకారాలను అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బండారు శ్రీనివాసులు, గాండ్ల రామాంజి పల్లా నవీన్, సహాయ కార్యదర్శి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల ఉధృతి లేకుండా జాగ్రత్తలు పాటించాలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామంలో దోమల ఉధృతి నియంత్రణకు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని వైద్య ఆరోగ్య సిబ్బంది తెలిపారు. పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని షేక్షానిపల్లి గ్రామంలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం వరలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి చందన, ఆరోగ్య సహాయకులు ఎం. నాగరాజు గ్రామంలో జ్వరం సర్వే చేపట్టారు. ప్రతి ఇంటిని సందర్శించి జ్వర బాధితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ దోమల లార్వా ఉధృతి లేకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని గ్రామస్తులకు సూచించారు. తమ ఇళ్ల వద్ద డ్రమ్ములు, నీటి తొట్టెలు, ఇతరత్రా పాత్రల్లో నీటిని వారం రోజులు కన్నా ఎక్కువ నిల్వ ఉండకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. నీటి నిల్వలో ఉన్న పాత్రలపై మూతలు బిగించాలని సూచించారు. దోమల వ్యాప్తి నివారణకు ఆల్ అవుట్ లాంటివి వాడాలని, రాత్రిపూట దోమతెరలు వినియోగించాలని చెప్పారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చెయ్యొద్దు

**- ఎంపీడీవో లక్ష్మీనరసింహ**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** సమస్యలతో ప్రజలు సచివాలయంకు వచ్చినప్పుడు సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం చేయొద్దని ఎంపీడీవో లక్ష్మీనరసింహ సచివాలయ సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని సచివాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక సమస్యలపై సచివాలయానికి వస్తున్న ప్రజల పట్ల నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. గ్రామీణ వృత్తికారులకు పనికల్పించే ఉద్దేశంతో వారికి అండగా నిలుస్తూ ఆర్థికసాయం చేసే ప్రక్రియలో బాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మపథకముకు అర్హులైన లబ్ధదారుల ఎంపిక తొందరగా ఈ సర్వే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు ప్రతాప్, కృపాకర్, మహిళ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి శోభ

**-మార్కెట్లో భక్తుల కోలాహలం**

**- పల్లెలకు పయనమైన బొజ్జ గణపయ్య**

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** వినాయక చవితి సందర్భంగా తాడిపత్రి పట్టణంలో కొత్త మార్కెట్, ఎల్లనూరు రోడ్డుసర్కిల్, పోలీస్ స్టేషన్ సర్కిల్ ప్రాంతాల్లో శుక్రవారం భక్తుల కోలాహలం సంతరించుకుంది. వినాయకుని విగ్రహాలు, పండ్లు, పూలు, అలంకరణ సామాగ్రి, పూజ సామాగ్రి తీసుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున అంగళ్ల వద్ద బారులు తీరారు.పర్యావరణ రహిత%శీ%కోసం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ కి బదులు మట్టి విగ్రహాలు ప్రతిష్టించేందుకు ఎక్కువ భక్తులు మొగ్గుచూపారు. దీంతో మట్టి విగ్రహాలకు మంచి గిరాకీ మొదలైంది. వినాయక చవితిని ఉత్సాహంగా జరుపుకోవడానికి పల్లె నుంచి పట్టణం వరకు మండపాలు అలంకరించి సిద్ధం చేశారు. యువత ఉత్సాహంతో వాహనాల్లోడప్పుల చప్పుళ్లు, మేళ తాళాలు, నృత్యాలు, కేరింతలు, బాణా సంచా సందడి మధ్య యువత ఊరే గింపుగా బొజ్జ గణపయ్యని మండపాలకు స్వాగతం పలికారు. విభిన్న ఆకృతుల్లో ఉన్న వినాయక ప్రతిమలు పట్టణ ప్రజలను కనువిందు చేశాయి. పోటీపడి విగ్రహాలు కొనుగోలు తో విగ్రహాలకు మంచి గిరాకి ఏర్పడింది. ఏడాదికి ఒకసారి జరిగే గణనాథం ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడానికి యువత సిద్ధమయ్యారు.





## జగన్ మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి నీకు లేదు

**-జడ్పిటిసి పాలే జయరాం నాయక్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై జీవిహెచింపిస్ రాష్ట్ర అధ్యక్షులు రాంప్రసాద్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నానని వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల మండల జడ్పిటిసి పాలే జయరాం నాయక్ మండిపడ్డారు. రాంప్రసాద్ నాయక్ కి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విమర్శించే స్థాయి కాదని వైయస్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరోనా సమయంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఎన్నో సేవలు చేశారని అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు రాష్ట్రం వదిలి హైదరాబాద్ లో నివసించారని అది మర్చిపోయి జగన్ విమర్శించడం సరైన పద్ధతి కాదని ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరదలు వస్తే విరాళాలు ఇవ్వాలని కోరుతున్నారు విరాళాల రూపంలో వచ్చిన డబ్బును వరద బాధితులకు అందజేయాలని ఆయన కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జగన్మోహన్ రెడ్డి కుల మత పార్టీలకతీతంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందజేశారని ఎస్టీలకు టిటిడి బోర్డు సభ్యులుగా అవకాశం కల్పించారని మరియు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ముగ్గురు జడ్పిటిసిలు ఎస్టీలకు 50 సంవత్సరాలకే పింఛన్లు అందజేశారు గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ప్రాధాన్యత ఇవ్వలేదని ఇలా ఎన్నో ఎస్టీలకు అవకాశాలు కల్పించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై రాంప్రసాద్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమని జడ్పిటిసి పాలే జయరాం నాయక్ మండిపడ్డారు.

## ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోండి

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నారాయుడు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ మండల పరిధిలోని బూదగవి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నరాయుడు తెలిపారు. శుక్రవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో పనులు చేయకపోయినా చేసినట్లు బినామీ కూలీలను సృష్టించి లక్షలాది రూపాయలు అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక అధికారులు కూడా తూతూ మంత్రంగా విచారణ చేయకుండా పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. బూదగవి గ్రామంతో పాటు అనేక గ్రామాల్లో కూడా ఇలాంటి అక్రమాలు జరిగాయని ఉపాధి హామీ పథకం శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అక్రమాలు జరుగుతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు వరంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని కొంతమంది అవినీతి అధికారులు వరంగా మార్చుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. అవినీతికి పాల్పడిన వారిని తక్షణమే తొలగించి అవినీతి సొమ్మును రికవరీ చేసి వారిపై క్రిమినల్ కేసులో నమోదు చేయాలన్నారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

**- సిహెచ్ఓ నాగ రంగయ్య**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం అమలుకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు, గర్భ నిర్ధారణ పరీక్షలు చేయించిన, చేసుకున్నా అలాంటివారు శిక్షార్హులని సిహెచ్ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మోపిడి గ్రామం అంగన్వాడి కేంద్రంలో బేటి బచావో - బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లింగ నిష్పత్తి, లింగ వివక్ష నిర్మూలన ఆడపిల్లల ఆవశ్యకతను వివరిస్తూ గర్భిణీ, బాలింతలకు అవగాహన కల్పించారు. మోపిడి గ్రామంలో ఆడ, మగ నిష్పత్తిలో చాలా వ్యత్యాసం ఉన్నట్లు గుర్తు చేశారు. మగ పిల్లల కన్నా ఆడపిల్లల సంఖ్య తగ్గితే సమాజంలో తీవ్రమైన అనర్థాలు చోటు చేసుకుంటాయని తెలిపారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. కడుపులో ఉన్నది ఆడపిల్ల అని స్కానింగ్ ద్వారా తెలుసుకొని ఉద్దేశపూర్వకంగా ఎవరైనా అబార్షన్ లకు పాల్పడితే అలాంటివారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ హెబ్సిబా, ఏఎన్ఎం అనూష, అంగన్వాడీ కార్యకర్త లావణ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత దేశ పురోగతికి వెన్నెముక.. వారి శక్తి సామర్థ్యాలతో దేశాభివృద్ధి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం మేజర్ న్యూస్:** యువత దేశ పురోగతికి వెన్నెముక అని, వారి శక్తి సామర్థ్యాలతో దేశాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఐ. ఏ.ఎస్ పేర్కొన్నారు. శుక్రవారం నెహ్రూ యువ కేంద్ర, అనంతపురము, కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా శాఖ, భారత ప్రభుత్వం కార్యాలయంను జిల్లా కలెక్టర్ సందర్శించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నెహ్రూ యువ కేంద్ర వారు నిర్వహిస్తున్న యువ ఉత్సవ్, యూత్ పార్లమెంట్, కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు, స్పోర్ట్స్ మీట్స్, యూత్ ఎక్సేంజ్ ప్రోగ్రామ్స్, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ యువజన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రోగ్రాం ఇన్చార్జి శ్రీనివాసులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాటి భరత్, ఎస్. ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు జీవన్ కుమార్, జయ మారుతి, సాయి ట్రస్ట్ వ్యవస్థాపకులు విజయ సాయి, సామాజిక సేవా కార్యకర్తలు రామకృష్ణ రెడ్డి, మహేష్ బాబు అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా ఆయన నెహ్రూ యువ కేంద్ర కార్యాలయం యందు జాతీయ యువ కార్యకర్తలు మరియు యువతను ఉద్దేశించి సంభాషించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురము యువత అన్నింటిలోనూ ముందు ఉండాలని, దానికి కావలసిన ప్రణాళిక మనం సిద్ధం చేసుకోవాలని తెలియజేశారు. అంతే కాకుండా యువత కేంద్ర మరియు రాష్ట్ర శాఖలతో కలసి ఇంటర్న్షిప్ చేయని తెలియజేశారు. తద్వారా ప్రభుత్వ శాఖల పని తీరు తెలుసుకోవచ్చని చెప్పారు. యువత భవిష్యత్తు నాయకులుగా తయారు అవ్వడానికి సానుకూల దృక్పథం కలిగి ఉండాలని తెలియజేశారు. అదే విధంగా సామాజిక విషయాల పైన అవగాహన పెంచుకొని సామాజిక మాధ్యమాలను మంచి చేయడానికి ఉపయోగించాలని కోరారు. నిత్యం నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ఉత్తమ నాయకులుగా తయారు అవ్వాలని ఆయన యువతకు సందేశం అందించారు. ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమాన్ని సాంస్కృతిక, ఆటలు, పాటలు పోటీలు, యోగ శిక్షణ, ఉద్యోగ అవకాశం కొరకు శిక్షణ తరగతులు తదితర కార్యక్రమం యువతకు ప్రోత్సహించే విధంగా వారిలో నైపుణ్యాన్ని తెలియజేసే విధంగా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఒక చైతన్యవంతమైన, ఆదర్శవంతమైన జిల్లాగా అనంతపురం జిల్లాను చూసే విధంగా తయారు చేసుకోవాలని తెలిపారు. యువకులు మంచి ఎనర్జీ ఉన్నవారు ఒక్కరు కూడా ఖాళీగా ఉండరాదని, ఏదో ఒక పనిపైన శ్రద్ధ చూపే విధంగా ప్రతిరోజు పని క్యాలెండర్ ని తయారు చేసుకోవాలని, ప్రతి యువత మంచి ఆలోచనలతో సమాజం కొరకు తన వంతు కృషి చేయాలని తెలిపారు. ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ లో వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజల సమస్యలను




తెలుసుకుని ఏ విషయంపై ఎక్కువ సమస్యలు వస్తున్నాయో తెలుసుకొని వాటి పరిష్కార మార్గాన్ని ఆలోచించే విధంగా యువత తయారు కావాలని చెప్పారు. మొక్కలు నాటే కార్యక్రమం అనంతపురం జిల్లాలో జరుగుతూ ఉందని, ఇలాంటి కార్యక్రమం ప్రతిరోజు నిర్వహించే విధంగా చూడాలని చెప్పారు. ప్రతి ప్రభుత్వ ద్వారా జరిగే కార్యక్రమాలలో వాలంటీర్స్ ని పాల్గొనే విధంగా చేయాలని, అలాగే ఒక వాట్సాప్ గ్రూపును తయారు చేయాలని, ఇందులో ప్రతిరోజు జరిగే కార్యక్రమాలను తెలియజేసే విధంగా చూడాలని, అలాగే ఏదైనా సమస్యలు ఉంటే దాన్ని ఏ విధంగా పరిష్కరించాలో తెలియజేసే విధంగా ఉండాలని, ప్రతిరోజు 50 అంది యువతీ యువకులకు శిక్షణ తరగతులు నిర్వహించి, ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చూడాలని, ఇంటర్నేషనల్ యూత్ ఫెస్టివల్ కు అనంతపురం జిల్లా నుండి యువత ఎక్కువ సంఖ్యలో పాల్గొనే విధంగా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రస్తుతం కమాండ్ కంట్రోల్ రూమ్ ఉందని, మరొకటి కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు జరుగుతోందని, దీనికి సంబంధించి వాలంటీర్స్ (యువకులు )కావాలని, అత్యవసర పరిస్థితుల్లో వరదలు, ఎన్నికలు, వైద్య సేవలు, అత్యవసర సేవలు చేయుటకు అత్యవసర పరిస్థితుల్లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఆక్టివేట్ చేస్తామని, అప్పుడు యువకులు స్వచ్ఛందంగా వచ్చి ఈ సందర్భాల్లో పాల్గొని ఇంటర్న్షిప్, అబ్జర్వర్ షిప్ చేయవచ్చని, ఇలా చేసేవారికి కలెక్టర్ కార్యాలయం నుండి వారికి సర్టిఫికెట్లు లేదా లెటర్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. దీని ద్వారా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు.జిల్లా నుండి ఆజాది కా అమృత మహోత్సవం కార్యక్రమం ముగింపు సభ ఆయన మేరి మాటి మేర దేశ కార్యక్రమానికి అనంతపురము జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన యువతకు కేంద్ర ప్రభుత్వ ప్రశంస పత్రాలు అందించి అభినందనలు తెలియజేశారు.

చివరిగా యువత పచ్చదనాన్ని పెంపొందించి మన పర్యావరణం సంరక్షించాలని ఆయన నెహ్రూ యువ కేంద్రం కార్యాలయం యందు యువతతో కలసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఇంచార్జ శ్రీనివాసులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాటి భరత్, ఎస్. ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు జీవన్ కుమార్, జయ మారుతి, సాయి ట్రస్ట్ వ్యవస్థాపకులు విజయ సాయి, సామాజిక సేవా కార్యకర్తలు రామకృష్ణ రెడ్డి, మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ సి సేవలు స్థానిక ఆర్టీవో కార్యాలయం నందు పునరుద్ధరించండి

### -ఎం.వి.ఐ కి ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** ఎఫ్ సి సేవలు స్థానిక ఆర్టీవో కార్యాలయం నందు పునరుద్ధరించండి అంటూ ఆర్టీవో ఉప కార్యాలయం నందు బ్రేక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, రాజగోపాల్ కు ఏపీ ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షులు పీఎం రామాంజనేయులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాడిపత్రి ఆర్టీవో కార్యాలయంలో గతంలో ఇక్కడే వాహనాలకు. ఎఫ్ సి చేసేవారు ఇప్పుడు తాడిపత్రిలో ఆర్టీవో ఆఫీస్ లో ఎఫ్ సి జరగడం లేదు. దీనివల్ల తాడిపత్రిలోని చుట్టుపక్కల వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు తాడపత్రి నుంచి అనంతపురం 60 కిలోమీటర్లు ఉన్నది ఇక్కడ ఇండస్ట్రీ ఏరియా కనుక చాలా వాహనాలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడి నుంచి అనంతపురం పోవడానికి చిన్న వాహనాలకు 2 వేల రూపాయలు, పెద్ద వాహనాలకు 5 వేల రూపాయలు ఖర్చు అవుతున్నది కనుక ప్రభుత్వం వాహనదారుల ఇబ్బందులను గుర్తించి. తాడిపత్రి ఆర్టీవో ఉప కేంద్రం నందు అన్ని వాహనాలకు ఎఫ్సి సేవలు స్థానికంగా అయ్యే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని తాడపత్రి బ్రేక్ ఇన్స్పెక్టర్లను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ మహా శక్తి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డబ్బే రవి ఏపీ ఎమ్మార్పీఎస్, రాష్ట్ర కార్యదర్శి. చిన్న బాలరాజు ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల కార్యదర్శి సూర్యనారాయణ ఏపీ ఇంచార్జ్. నబి సాబ్ మమ్మద్ గౌస్ రవి రామాంజనేయులు ఏపీ ఎమ్మార్పీఎస్ తాడపత్రి టౌన్ ఇన్చార్జ్ తిరుపతయ్య. తదితరులు పాల్గొన్నారు.






## శానిటేషన్ వర్కర్లకు పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి

### మెడికల్ కళాశాల ఎదుట శానిటేషన్ వర్కర్ల నిరసన

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మెడికల్ శానిటేషన్ వర్కర్లకు పెండింగ్ లొ ఉన్న 5 నెలల జీతాలు వెంటనే విడుదల చేయాలని ఏపీ మెడికల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల మెయిన్ డోర్ దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేష్ గౌడ్, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు జి చిరంజీవి, నగర కార్యదర్శి వికె కృష్ణుడు,ఏపీ మెడికల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి వెంకటేష్,నారప్ప,లక్ష్మీదేవి,పెద్దన్న, వెంకటేశు,పామీద,ప్రశాంత్ తదితర మెడికల్ శానిటేషన్ వర్కర్లు పాల్గొనడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ గారితో మాట్లాడి ఒక నెల వేతనం కార్మికుల ఖాతాలో వేయించడం జరిగింది. భవిష్యత్తులో కార్మికుల జీతాలు సోమవారం లోపు కార్మికుల ఖాతాల్లో జమ చేయకుంటే సోమవారం నుండి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## జేసీ పవన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సుధాకర్



**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా టిడిపి నాయ కులు మాజీ ఎంపీ జేసి దివాకర్ రెడ్డి తనయుడు జేసి పవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా శింగనమల మండల టిడిపి నాయకుడు చిన్న జలాలపురం సుధాకర్ జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశా రు.హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ లో జేసీ పవన్ రెడ్డి నివాసంలో ఆయనను కలిసి ఫ్లవర్ బొకే అందించి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేసినట్లు సుధాకర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేసి పవన్ అన్న మరెన్నో జన్మదిన వేడుకలు చేసుకోవాలని ఆదేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు.

## వరద బాధితుల కోసం 5 ప్యాకెట్లు అందించిన జనసేన నాయకులు తోట ఓబులేష్




**శింగనమల,మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితులకు 50 కిలోల బియ్యం 5 ఫ్యాకెట్లను వితరణగా అందించినట్లు జనసేన శింగనమల మండల అధ్యక్షుడు తోట ఓబులేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ,శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పిలుపు మేరకు తన వంతు సహాయంగా విజయవాడ నగర వరద బాధితులకు 50 కిలోల 5 బియ్యం ప్యాకెట్లను వరద బాధిత సహాయ నిధికి తరలించినట్లు తెలియజేశారు. విపత్కర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలను ఆదుకోవడం ప్రభుత్వంతో పాటు మన వ్యక్తిగత స్థాయిలో కనీస బాధ్యతగా భావించాలని కోరారు.ఈ సంక్షోభం నుండి వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు బయటడాలని ఆశిస్తున్నామని తోట ఓబులేసు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన యువనాయకులు తోట రామ మోహన్ వారి మిత్ర బృందం పాల్గొన్నారు.

## సర్వజన ఆసుపత్రిలో పలువురు రోగులను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రావణి



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని పలువురు టిడిపి కుటుంబాలకు చెందినవారు అనారోగ్యాలతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అనేక ఆనారోగ్య సమస్యల వల్ల బాధపడుతున్న శింగనమల నియోజకవర్గ ప్రజలను, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక విద్య,వధ్యంనకు పెద్దపీట వేసిందని తెలిపారు.ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆమె హామీనిచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

### నగరంలోని కళ్యాణదుర్గం బైపాస్ సమీపంలో ఘటన



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర పరిధిలోని కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డు సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటరాముడు (22) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పాపంపేటకు చెందిన అతను కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులో తన పని ముగించుకుని తిరిగి రుద్రంపేట వైపుకు వస్తుండగా ఒక్కసారిగా కంటైనర్ ట్రాక్టర్ రావడంతో అదుపుతప్పి కింద పడి రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో గమనించిన స్థానికులు ట్రాఫిక్ పోలీసులకు సమాచారాన్ని అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వినాయక మట్టి ప్రతిమలను పూజించడమే..
# పర్యావరణ పరిరక్షణ

### పదేళ్లుగా సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉచితంగా మట్టి విగ్రహాలు, మొక్కలు పంపిణీ హర్షనీయం

### ఎంపీడీవో రామచంద్ర



**బెళుగుప్ప, మేజర్ న్యూస్ :** వినాయక చవితి రోజు మట్టి విగ్రహాలను పూజించడమే పర్యావరణాన్ని పరిరక్షించడమని ఎంపీడీవో రామచంద్ర పేర్కొన్నారు. శుక్రవారం బెళుగుప్ప లోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలతో పాటు మొక్కలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం పాఠశాల స్థాపించినప్పటి నుంచి పదేళ్లుగా ప్రతి వినాయక చవితికి విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రామస్తులకు ఉచితంగా అందించడం ఆనవాయితీ వస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రామచంద్ర, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలలో లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి పిఓపి (ప్లాస్టర్ ఆఫ్ పారిస్)తో చేసిన వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసి నిమజ్జనం చేయడం వలన చెరువులు, నదులలోని మీరు కలుషితమై పర్యావరణానికి ముప్పు ఏర్పడడంతో పాటు అందులోని జీవరాసులు చనిపోయేందుకు అవకాశం ఉందన్నారు. కేవలం బంకమట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకొని పండుగను సంతోషంగా నిర్వహించుకుని నిమజ్జనం చేయడం వలన పర్యావరణానికి ఎటువంటి హాని జరగదన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామస్తులకు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలతో పాటు మొక్కలను కూడా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, రిటైర్డ్ టీచర్ నాగరాజు, పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణం, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం సంధ్య, మమత, నాగవేణి, సుకన్య, శిరీష, మాల శ్రీ, ఎర్రిస్వామి, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పౌష్టికాహారాన్ని సక్రమంగా తీసుకుంటే బిడ్డతో పాటు తల్లి సంపూర్ణమైన ఆరోగ్యం కలిగి ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ రబియాభి, సిహెచ్ఓ నాగర లింగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ తెలిపారు. శుక్రవారం ఆరోగ్య, ఐసిడిఎస్ సమన్వయంతో పోషణ మాసోత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలోని ఆమిద్యాల అంగన్వాడి కేంద్రం – 4 లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలు శరీరానికి కావలసిన సంపూర్ణ పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని గర్భిణీలు, బాలింతలకు సూచించారు. పౌష్టికాహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, గుడ్లు లాంటివి మిళితమై ఉండాలని, ఒకే రకమైన ఆహారం భుజిస్తే పోషకాహార లోపం ఏర్పడి రక్తహీనతకు దారితీస్తుందని దిశా నిర్దేశం చేశారు. చిన్నారులకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే సరిపోతాయని, ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం ఇవ్వాలని గుర్తు చేశారు. అంగన్వాడి కేంద్రంలో పంపిణీ చేసే పౌష్టికాహార కిట్టు ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బాలవివాహాల వలన కలిగే అనర్థాలను, బృన హత్యల నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు లింగ నిర్ధారణ నిరోధక చట్టం ( పి సి పి ఎన్ డి టి 1994 ) పకడ్బందీగా అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంగన్వాడి టీచర్ ఝాన్సీ కేంద్రంలో పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్ గర్భిణీ, బాలింతలు పాల్గొన్నారు.




## పని సర్దుబాటులో వచ్చిన అప్పీలనన్నిటిని వెంటనే పరిష్కరించాలి: ఏపీ టిఎఫ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అనంతపురం జోన్ సమావేశము ఉపాధ్యాయ భవన్ అనంతపురంలో జిల్లా కార్యదర్శి ఎం.సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి బి నర్సింహులు హాజరై మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన పని సర్దుబాటులో అనేక సమస్యలను జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకొచ్చారు. వాటిలో కొన్ని సమస్యలు నీటిని పరిష్కారం కాలేదు మండల స్థాయిలో ఎస్జీటీ టీచర్లకు సంబంధించి సీనియర్ జూనియర్ విషయంలో కొన్ని అప్పీలను విద్యాశాఖ అధికారి దృష్టికి తేవడం జరిగింది. ఈ అప్పీలను పరిష్కరించకుండానే డివిజన్ స్థాయిలో పని సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేయడం జరిగింది తిరిగి మండల స్థాయిలో జరుగు పని సర్దుబాటులో కూడా ఆ మొదట ఇచ్చిన అప్పీలను పరిగణలోకి తీసుకోకుండా పని సర్దుబాటు చేయడం జరిగింది .కావున పని సర్దుబాటులో వచ్చిన అప్పీళ్లను తక్షణమే పరిష్కరించాలని సందర్భంగా డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సిరాజుద్దీన్ మాట్లాడుతూ బయాలజీ అసిస్టెంట్ ను ఇంగ్లీష్ అసిస్టెంట్ గా సర్దుబాటుచేయడము. తెలుగు పండిట్ అసిస్టెంట్ ను సోషల్ అసిస్టెంట్ గా సర్దుబాటు చేయడం ఎంతవరకు సమంజసమని ,ఉర్దూ ఉన్నత పాఠశాలలో హిందీ సబ్జెక్టు లేకున్నా హిందీ ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం ఉర్దూ లేని చోట ఎస్ఎ ఉర్దూను సర్దుబాటు చేయడం కొన్ని మండలాలలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్న పాఠశాలకు సర్దుబాటు చేయడం వంటివి జరిగాయని ఇవన్నీ తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు సర్దార్ వల్ల వెంకటరమణ జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప నాయకులు గోరంట్ల శ్రీనివాసులు తిప్పేస్వామి బికెఎస్ శ్రీనివాసులు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూరు శ్రీ అణమ్మదేవి ఆలయంలో
# ఉత్సవ విగ్రహం ఏర్పాటు

### - బహుకరించిన లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్



**హిందూపురం మేజర్ న్యూస్:** కర్ణాటక రాష్ట్రం లో పవిత్రమైన పుణ్యక్షేత్రాల్లో బెంగళూరు మహానగరంలో నడిబొడ్డున (మేజిస్టిక్ ) ప్రాంతంలో వెలసిన " శ్రీ అణమ్మదేవి" ఆలయంలో ఉత్సవ విగ్రహం ఏర్పాటు కోసం కమిటీ సభ్యులు, సమాజ సేవకు, నిత్యం దేవత కార్యక్రమాలను నిర్వహించే లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ని అభ్యర్థించగా, శ్రీ అన్నమ్మ దేవి కమిటీ సభ్యులకు కోరిక మేరకు అమ్మవారి విగ్రహాన్ని దాదాపు రూ. 2,85,000/- అక్షరాల రెండు లక్షల ఎనభై ఐదువేల రూపాయల విలువగల శ్రీ అన్నమ్మ దేవి ఉత్సవ విగ్రహాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బెంగళూరు శ్రీ అన్నమ్మ దేవి ఆలయ కమిటీ సభ్యులు రమానందన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్ మాట్లాడుతూ నాకు ఇష్టమైన అమ్మవారి విగ్రహాన్ని బహుకరించడం నాకు ఎంతో ఆనందకరమని, అమ్మ వారి ఆశీస్సులు హిందూపురం నియోజకవర్గం, లేపాక్షి మండల%శీ% ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ఇందుకు సహకరించిన అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## టీచర్ భాగ్యలక్ష్మి బదిలీ.. రోదించిన విద్యార్థులు



**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండలం కోడిగేనాహళ్లి పంచాయితీ పెద్దిరెడ్డిపల్లిలోని మండల ప్రాథమిక పాఠశాలలో ఆంగ్లం బోధిస్తున్న భాగ్యలక్ష్మి అనే ఉపాధ్యాయుని శ్రీరాంగారాజుపల్లి కి హైస్కూల్ కి బదిలీ చేయబడ్డారు ఇక్కడ ఉన్నన్ని రోజులు విద్యార్థులను కన్న బిడ్డలుగా చూసుకున్నారు 82 మంది విద్యార్థులతో స్నేహితులుగా కలిసిపోయారు దీంతో భాగ్యలక్ష్మి అంటే విపరీతమైన ఇష్టం గౌరవం ఏర్పడింది అయితే ఇటీవలే మరో స్కూలుకు బదిలీ అయ్యారు ఈ సమయంలో విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు విద్యార్థుల తల్లిదండ్రులు మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ గారిని కలిసి భాగ్యలక్ష్మి టీచర్ గారిని పెద్దిరెడ్డిపల్లి స్కూల్ లోనే ఉండేలా చూడాలని రెండు రోజుల క్రితం కలిసి ఆవేదన వ్యక్తం చేశారు శుక్రవారం విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల తాళం వేసి వారి గృహాలకు తీసుకొని వెళ్ళిపోయారు అనంతరం ఎంఈఓ లక్ష్మీదేవిని వివరణ కోరగా శ్రీ రంగారాజు పల్లి హైస్కూల్లో ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులు లేకపోవడంతో పెద్దిరెడ్డిపల్లి లో ఉన్న భాగ్యలక్ష్మిని హై స్కూల్ కు పంపించడం జరిగిందని ఇక్కడున్న స్కూల్ కు అవసరమైతే మరొక టీచర్ ని పంపిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## బీబీ జైనబ్బీ అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బేబీ జై నబ్బీ అమ్మవారిని శాసనమండలి సభ్యులు వై. శివరామిరెడ్డి దర్శించుకున్నారు. శుక్రవారం సాయంత్రం అమ్మవారి సన్నిధికి చేరిన ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డిని దర్గా కమిటీ చైర్మన్ హెూతూరు భాష, పామిడి జాకీర్, జండా జిలాన్, బ్యాల్ల ప్రసాద్ సాదరంగా ఆహ్వానం పలికారు. ఎమ్మెల్సీ వైస్ శివరామిరెడ్డి బీబీ జై నబ్బీ ప్రత్యేక చాదర్ బహుకరించారు. ముస్లిం మత పెద్దలు ఆయన పేరు మీద అమ్మవారి సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఆయనకు వారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ వైస్ శివరామిరెడ్డినీ శాలువలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దావూద్, వైకాపా నాయకులు నెరమెట్ల తిప్పారెడ్డి, ఆకుకూర నాగరాజు, సర్పంచులు పాలడుగు వంశీ, తిరుపాల్ యాదవ్, ముష్టూర్ ఎర్రి స్వామి, పాల్తూరు మహాలింగ, ఉప్పర ధనుంజయ, జిలాన్, నిజాం, మక్బుల్, మస్తాన్, ఉల్లిగడ్డల నూర్, వన్నెల వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర ఆలయానికి ఇత్తడితో ద్వారకవచం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సర భాద్రపద శుద్ధ తదియ వినాయక చవితి ఐదు రోజులు వేడుకలో భాగంగా శుక్రవారం వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. బెలుగుప్ప గ్రామం నందు కొలువు దీరిన శ్రీ విఘ్నేశ్వర దేవాలయంలో విదియ శుక్రవారం నాడు దేవాలయం ద్వారముకు ఇత్తడితో చేసిన కవచము శుక్రవారం పూజలు నిర్వహించి తొడగించడం జరిగింది. స్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం, మహా మంగళహారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

## ఘోర రోడ్డు ప్రమాదం
# గుర్తు తెలియని మహిళ మృతి



**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండలంలోని కొడికొండ చెక్పోస్ట్ – శిర హైవే రహదారిపై ధనాపురం బ్రిడ్జి దగ్గర నడుచుకుంటూ వెళ్తున్న ఉండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందిన సంఘటన గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధనాపురం సమీపంలోని బ్రిడ్జి క్రాస్ దగ్గర మహిళ రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మహిళా సుమారు 50నుంచి 55సంవత్సరాల వయసు కలిగి ఉంటుంది అని చనిపోయిన మహిళను హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పరిగి ఎస్సై రంగుడు యాదవ్ తెలిపారు.



## జిల్లాస్థాయి ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడు రామాంజనేయులుకు ఘన సన్మానం

**లేపాక్షి మేజర్ న్యూస్:** సెప్టెంబర్ 5 వ తేదీన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు రామాంజనేయులు ని జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుల గా ఎంపిక చేయడం జరిగినది. శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ చేతన్, పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే సింధూరి చేతుల మీదుగా అవార్డును అందుకోవడం జరిగింది. ఇందులో భాగంగా శుక్రవారం పాఠశాలలోని ఉపాధ్యాయులు, గ్రామ ప్రజల చేత సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా పిడి ని పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా వ్యాయామ ఉపాధ్యాయునిగా ఉత్తమ ప్రతిభ కనబరిచి, పాఠశాలలో చదువుతున్న అనేకమంది విద్యార్థినీ విద్యార్థులను క్రీడల్లో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి విజేతలగా నిలిపిన ఘనత రామాంజనేయులకే దక్కుతుందని కొనియాడారు. ఆయన చేసిన సేవలను గుర్తించి కలెక్టర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా అవార్డును అందించడం మన పాఠశాలకు గర్వకారణమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల కమిటీ చైర్మన్ నరసింహామూర్తి, విశ్రాంత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ప్రస్తుత సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల వైద్య అధికారులు అవగాహన



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధి లోని 10వ వార్డు గోకులంలో సీజనల్ వ్యాధులపై వైద్య అధికారులు అవగాహన కల్పించారు. శుక్రవారం డ్రైడే ఫ్రైడే మరియు సీజనల్ వ్యాధులపై గోకులం లోని సుబ్బమ్మ నగర్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మంజువాణి సందర్శించి సర్వేను పరిశీలించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు, వ్యక్తి గత శుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండ ఉండాలని అవగాహన కల్పించారు. దోమ పుట్ట కూడదు, కుట్ట కూడదు, చిన్నదోమ పెను ప్రమాదం, దోమతెరలు వాడండి, దోమకాటు పెను ప్రమాదం, నీటి నిల్వలు దోమలకు ఆవాసాలు, వేపాకు పొగ దోమలుకు సెగ అనీ తెలిపారు. మలేరియా, డెంగ్యూను దూరం పెట్టి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని, సంతోషకరమైన జీవనం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ కె. సి. కుళ్లాయప్ప నాయక్, వైద్యాధికారి డాక్టర్ జ్యోత్స్న, సామజిక ఆరోగ్య అధికారి నగేష్, ఏ ఎం ఓ లక్ష్మీ నాయక్, ఎస్ యు ఓ రమణయ్య, ఆరోగ్య కార్య కర్తలు అజీజ్ ఖాన్, సుహాసిని, ఆశా కార్యకర్త అమృత పాల్గొన్నారు.



# వరద బాధితులకు సాయం అందిద్దాం.. ఎంపీపీ

### స్పందించిన సర్వసభ్య సమావేశం 54 వేలు అందజేత

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** అనుకోని ఉపద్ర వంలా అకస్మాత్తుగా సంభవించిన జలప్రళయంలో సర్వం కోల్పోయి నిరాశ్రయు లై.. సాయం కోసం ఎదురుచూస్తున్న విజయవాడ వరద బాధితులకు ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో సాయం అందించి కష్టాలలో ఉన్న వారికి భరోసా కల్పిద్దామని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ కోరారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో నిర్వహించిన సర్వసభ్య సమావే శంలో వరదతాకిడికి గురై మృతి చెందిన వారి ఆత్మ శాంతి కొరకు మౌనం పాటిం చారు. అనంతరం సర్వం కోల్పోయి ఇబ్బందులలో ఉన్న వరద బాధితులకు ప్రభుత్వం యుద్ధ ప్రతిపాదికన ఉపశ మన చర్యలు చేపట్టిం దని, నిత్యవసర వస్తువులను అందిస్తూ వారికి భరోసా కల్పించడంజరుగుతోందని, కష్టాలలో ఉన్న బాధితులకు మన వంతు సాయం అందించడానికి దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. తనవంతుగా వరద సహాయ నిధికి రూ. 10 వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. దీనికి స్పందించిన మండల ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి రూ.5000లు, పొడరాళ్లపల్లి సర్పంచ్ నాగభూషణ ఆరువేల రూపాయలు, కో ఆప్షన్ నెంబర్ చిన్న బాలముని ఐదువేల రూపాయలు, ముది గుబ్బ సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రాయుడు 5000 రూపాయలు, సంకే పల్లి సర్పంచ్ లక్ష్మీ గోపాల్ 3500, మల్లేపల్లి సర్పంచ్ 5000 రూపాయలు, బూద నాంపల్లి సర్పంచ్ ఎంపీటీసీలు 5000 రూపాయలు, ఉప్పలపాడు సర్పంచ్ 3000 రూపాయలు, ఏ బి పల్లి తండా సర్పంచ్ 2000 రూపాయలు, మండల పశువైద్యాధికారి రామేశ్వరరావు 5000 రూపాయలు వరద బాధిస్ సహాయ నిధికి విరాళాలు అందజే శారు.



బాధితులను ఆదుకునేందుకు తక్షణమే స్పందించిన ప్రజా ప్రతినిధులు, అధికారులకు ఎంపీపీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలి పారు. వరద బాధితు లను ఆదుకోనడానికి దాతలు ముందుకు రావాలని, దాతలు తమ కార్యాలయాన్ని సందర్శించాలని కోరారు. మండల వ్యాప్తంగా నీటి ఎద్దడి నివారణకు రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ యుద్ధ ప్రతిపాదించిన చర్యలు చేపట్టార న్నారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు, అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రణాళికలు రూపొం దించడం జరిగిందని క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. పాఠశాలలు, వసతి గృహాలలో కార్పొరేట్ సమస్య సహకారంతో సుద్దినీటి అందించడా నికి చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అనంతరం మిగతా శాఖల ప్రగతిని, భవిష్యత్ ప్రణాళికలపై చర్చిం చారు. ఈ కార్యక్రమం లో మండల ఉపా ధ్యక్షులు వెంకటరెడ్డి, కో ఆప్షన్ నెంబర్ చిన్న బాలముని, ఎంపీడీవో కవిరాజ్, వివిధ శాఖల అధికారులు, సర్పం చులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఓబులాపురం మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని ఓబులాపురం సమీప ంలో వెలిసిన మహాలక్ష్మి అమ్మవారు శుక్రవారం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భం గా ఉదయం నుంచి అమ్మవారికి గంగ పూజ, గోపూజ, కుంకుమార్చన, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ఆశ్రమ అధిపతి రఘు ఒక ప్రకటన లో తెలిపారు. అనంతరం భక్తులకు అన్న సంతాపన ఏర్పాటు చేశారు.

## శ్రీ శ్రీనివాస విద్యా నికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం

### రూ.60వేలకు పైగా విరాళాలు సేకరణ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జనం కష్టాలు తీర్చే దేవుడికి కష్టమొస్తే, దేవుడా మమ్మల్ని కాపాడు అని ఆ దేవుడు ఏ దేవుడిని వేడుకోవాలి. పది మందికి అన్నం పెట్టి ఆదరించే అన్నపూర్ణ ప్రాంతాలే ఇప్పుడు అన్నమో రామచంద్ర అంటూ ఆర్థిస్తూ చేతులు చాస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో తలమాకమైన ఉమ్మడి గుంటూరు కృష్ణాజిల్లాల నేలపై ప్రకృతి ఆగ్రహించి విళయతాండవం చేసింది. ప్రాణకోటికి జీవనాధారమైన నీళ్లే ప్రళయంగా మారి ఉమ్మడి జిల్లాల ప్రజలను మట్టి పాలు చేశాయి. ఎప్పటిలాగా సంబరంగా వినాయక చవితి చేసుకుందామని సిద్ధమవుతుంటే ప్రకృతి చేసిన కరాళనృత్యం విజయవాడను తుడిచి పెట్టింది. ప్రకాశం బ్యారేజీ కట్టి 50 సంవత్సరాలలో ఎన్నడు లేని విధంగా కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చింది, 8 అడుగుల ఎత్తైనని వరద నీరు 24 వేల ఇళ్ల నీటి మునక, 2.50 లక్షల మంది వరద బాధితులు నీటి మునిగిన కార్లు ,బైకులు ఎటు చూసిన ఆస్తి నష్టం, పంట నష్టం ప్రాణం నష్టం. హృదయ విదారక దృశ్యాలే. విపరీతమైన వరద విపత్తు వల్ల పిల్లలకు పాలు లేవు, త్రాగేందుకు నీరు లేవు, తల దాచుకున్నందుకు తావులేదు, ఎటు చూసినా నీరే. ఎవరు కదిలించినా వారి శోకం వర్ణించలేనిది, ఇలాంటి వరదల వల్ల జరుగుతున్న బీభత్సం అందరిని ఎంతగానో కలిచివేసింది. త్వరగా ఈ విపత్తు నుండి ప్రజలు కోలుకోవాలని దేవుని ప్రార్థిద్దాం. నిలువ నీడ లేదు, త్రాగు నీరు లేదు, కంటి నిండా కునుకులేదు మానవత్వం నిండిన అపన్నహస్తాల కోసం ఎదురుచూస్తున్న ఆనార్తులెందరో.మనం నిజమైన మానవత్వం చూపించే సమయం ఆసన్నమైనది అని తలచిన శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యా యరాలు సుమ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల ఆధర్యంలో బెలుగుప్ప గ్రామంలో ర్యాలీ నిర్వహించి మండల వ్యాప్తంగా వరద బాధితుల కోసం రూ.60,000లకు పైగా విరాళాలు సేకరించి ఉడత భక్తిగా తమ వంతు సహాయం చేస్తున్నామని కరస్పాండెంట్ శ్రీనివాసులు తెలిపారు.






# తాగునీటి సరఫరా కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### - ప్రభుత్వం పట్టించుకోకుంటే ఆందోళనలు

### ఉదృతం - వి. రాంభూపాల్ సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** సత్యసాయి నేటి సరఫరా కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. రాంభూపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం కార్మికులు చేపట్టిన రెండవ రోజు నిరసన దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘీభావం తెలుపుతూ కార్మికుల సమస్యలు న్యాయమైనవని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 6 నెలలుగా జీతాలు ఇవ్వకుంటే కార్మికులు ఏం తిని బ్రతకాలన్నారు. నీటి సరఫరా లేకుంటే ప్రజలు చాలా ఇబ్బందులు పడతారని ఇది గుర్తించి ప్రభుత్వం ఉన్నత అధికారులు స్పందించాలన్నారు. సుప్రీంకోర్టు కొన్నేళ్లు పనిచేసే వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని చెప్పిందన్నారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. బకాయి వేతనాలను, పిఎఫ్, ఈ ఎస్ ఐ చెల్లించాలన్నారు. కార్మికులు తప్పని పరిస్థితులలో సమ్మెలోకి దిగారన్నారు. వారికి న్యాయం జరిగే వరకు పోరాటాలు సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అధికారులు ప్రభుత్వానికి నివేదికను పంపమని చెప్పడం కాదని కార్మికులు ప్రజలు ఇబ్బందులు గుర్తించాలన్నారు. ఇప్పటికే పలుమార్లు సత్యసాయి, శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి సరఫరా కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చామన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికుల నిరసనకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలన్నారు. అంతకుముందు కార్మికులు గడ్డి, ఆకులు తింటూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ నిరసన దీక్షకు మున్సిపాలిటీ కార్మికులు, ఆర్టీసీ కార్మికులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి ఎస్ వెంకటేష్, నాయకులు లక్ష్మీనారాయణ, పైపల్లి గంగాధర్, పెదపల్లి బాబా తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల కోసం సీపీఐ విరాళాల సేకరణ




**అనంతపురము రూరల్‌మేజర్‌న్యూస్:** వరదలతో అతలాకుతలమైన కృష్ణా, గోదావరి జిల్లాల ప్రజల సహాయర్థం సీపీఐ అనంతపురము నగర సమితి కార్యదర్శి ఎన్.శ్రీరాములు ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక పాతూరు లోని గాంధీ విగ్రహం వద్ద నుంచి వివిధ ప్రాంతాలలో విరాళాల సేకరణ చేపట్టారు. ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉభయగోదావరి కృష్ణాజిల్లాలో వరద బాధితులకు రాజకీయాలకు అతీతంగా విరాళాలను సేకరించడం జరిగిందన్నారు. విరాళాల ద్వారా స్వీకరించిన నగదు, వంట పాత్రలు, బట్టల ను విజయవాడలోని సిపిఐ రాష్ట్ర కార్యాలయానికి తరలించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం విపత్తులను ఎదుర్కోవడానికి పదివేల కోట్లు విడుదల చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నరేంద్ర మోడీ స్వయంగా పర్యటించి జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లాలో గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పెద్ద ఎత్తున విరాళాల సేకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విపత్తు సంభవించినప్పుడు ముందస్తుగా వాలంటీర్లను సహాయ కార్యక్రమాలకు దించి ఉంటే ఇంత ముప్పు జరిగి ఉండేది కాదన్నారు. అనంత ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలను ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శులు రమణ, అల్లిపిరా, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, ఏఐవైఎఫ్జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రమణయ్య, కుళాయి స్వామి నగర అధ్యక్షులు మంజునాథ్ నగర నాయకులు సమీర్,నాని,తరుణ్,వరుణ్, అభిషేక్, కార్తీక్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు నగర కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇమ్యునైజేషన్ వంద శాతం పూర్తి చేయండి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అంగన్వాడి కేంద్రాల పరిధిలో ఉన్న చిన్నారులకు వంద శాతం పూర్తి చేయండి అని అనంతపురం అర్బన్ సూపర్వైజర్ విష్ణువర్ధని పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని రాణి నగర్ 4లో పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా ఇమ్యునైజేషన్ పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల పరిధిలో ఉన్న చిన్నారులను గుర్తించి వారికి అందించే టీకాల గురించి అవగాహన కల్పించాలన్నారు. టీకాలు వేసుకొని వారిని గుర్తించడంలో ప్రత్యేక చొరవ చూపి వారికి 100% పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. అప్పుడే పుట్టిన చిన్నారి నుంచి మూడేళ్ల లోపు చిన్నారులకు అందించే టీకాల గురించి ప్రత్యేకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లక్ష్మీనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ సాకారం

### శ్రద్ధ చూపకుంటే భవిత ప్రమాదకరం

### -అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మనిషి నిలువెత్తు ధనాన్ని సంపాదించినా వాటిని అనుభవించడానికి ఆరోగ్యం లేకపోతే అంత వర్ద్యం అని, మానవ మనుగడ కొనసాగాలంటే పర్యావరణ పరిరక్షణ ఎంతో ముఖ్యం అని అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. గత 15 సం.రాలుగా ఆనవాయితీ నిర్వహిస్తున్న వినాయకుల పంపిణి భాగంగా ఈ దినం సాయి ట్రస్ట్ ఏర్పాటు చేసినటువంటి మట్టి వినాయకుల పంపిణి కార్యక్రమం లో భాగంగా మట్టి వినాయక విగ్రహంను అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు సాయి ట్రస్ట్ ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ అందించారు. సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లడుతూ పర్యావరణ పరిరక్షణ లో భాగంగా సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మట్టి గణపతుల పంపిణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఈ సంవత్సరం ఈ కార్యక్రమానికి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాతృ మూర్తి ఆర్ధిక సాయంతో తమ ట్రస్ట్ కు సహకరించిన దాతలకు, సాయి భక్తులకు తదితరులకు విగ్రహాలను అందచేసామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్, రాఘవేంద్ర, నారాయణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా సీట్ల భర్తీ చేసిన డీసీవోను సస్పెండ్ చేయాలి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలకు మంజూరైన అదనపు సీట్ల భర్తీలో రోస్టర్ నిబంధనలను అతిక్రమించి సీట్లు కేటాయించిన డిసివో ఏ.మురళీకృష్ణను సస్పెండ్ చేయాలని ఎస్సీ,ఎస్టీ ఫోరం రాష్ట్ర నాయకులు మీనుగ రామాంజినేయులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 5,6,7,8 తరగతులకు అదనంగా పెరిగిన సీట్లన్నీ ఎస్సీ విద్యార్థులు మాత్రమే అర్హులని ఉమ్మడి జిల్లాల డిసిఒ మురళీకృష్ణ పత్రికా ప్రకటనల ద్వారా తెలియజేశారని, విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి 4న ఆయా పాఠశాలల్లో పరీక్షలు కూడా నిర్వహించారన్నారు. 5న మెరిట్ విద్యార్థుల జాబితా, సీట్ల ఎంపిక జాబితా ప్రకటించారన్నారు. ఈ జాబితాలో బీసీ, ఎస్టీ విద్యార్థులకు కూడా సీట్లు కేటాయించి డీసీవో రోస్టర్ నిబంధనలు అతిక్రమించారన్నారు. సీట్ల భర్తీపై పూర్తిస్థాయి విచారణ జరిపి డిసివోను సస్పెండ్ చేయాలని రామాంజినేయులు డిమాండ్ చేశారు.

# కోర్టు పరిధిలో ఉన్న భూమిని దౌర్జన్యంగా ఆక్రమిస్తున్నారు

### -న్యాయం చేయాలని బాధితుడు వేడుకోలు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాప్తాడు మండలం గంగనకుంట గ్రామంలో వంశ్యపార్యపరంగా వస్తున్న మా భూమిలో అన్నదమ్ముల తగాదాలతో హైకోర్టులో కేసు వేశామని, ఈ కేసు తీర్పు రాకుండానే కొందరు వ్యక్తులు మా భూమిని జెసిబిలు పెట్టి చదును చేసి ఆక్రమించుకుంటున్నారని ,న్యాయం చేయాలని బాధితుడు పూలప్రసాద్ కోరుతున్నాడు. శుక్రవారం ఆయన స్థానిక ప్రెస్క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గంగనకుంట గ్రామంలో సర్వే నెం. 4/1లో 6.03 సెంట్లు, 4/22లో 15.72సెంట్లు, 4/31/4పిలో 21.49 సెంట్లు భూమి ఉందని, ఈ భూమి మాకు, చిన్నాన కొడుకుల మధ్య తగదగా ఉండటతో హైకోర్టులో కేసు వేశామని, ప్రస్తుతం ఈ కేసు కోర్టు పరిధిలో ఉందని, అనంతపురంకు చెందిన లిక్కర్ సుధాకర్ నాయుడు, ముదిగుబ్బకు చెందిన జొన్నలకొత్తల పల్లి మనోహర్‌రెడ్డిలు కలసి తమ అనుచరుల కలసితో దౌర్యాన్యంగా మా భూమిలో జెసిబిలు పెట్టి చదును చేస్తున్నారని, ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని, మాకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని, అధికారులను బాధితుడు పూల ప్రసాద్ కోరుతున్నాడు.

# విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### -ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వార్డెన్లకు కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన కళ్యాణదుర్గం డివిజన్ వార్డెన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ వార్డెన్లు తమ సమీప పీహెచ్‌సీ, సీహెచ్‌సీ వైద్యులతో మాట్లాడి వసతి గృహాల్లో ప్రతి నెల వైద్యశిబిరాలు నిర్వహించి విద్యార్థులు వైద్య పరీక్షల నిర్వహించాలని సూచించారు. వసతి గృహాల్లో అత్యవసరమైన మరమ్మత్తుల వివరాలను అందచేయాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులపై ఇప్పటి నుంచే ప్రత్యేక శ్రద్ధ వహించి ట్యూటర్లు ద్వారా స్టడీ అవర్లు, వీక్లీ టెస్టులు నిర్వహించాలని వార్డెన్లకు ఆయన తెలియజేశారు. విద్యార్థులకు వందశాతం బయోమెట్రిక్ హాజరు వేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో వార్డెన్లు సూర్యాంజినేయులు, శ్రీనివాసులు, నాగరాజు, ఓబుళమ్మ, జయలక్ష్మి, శ్రీనివాస్, రాధ, షరీఫ్, రామంజినరెడ్డి పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయకుల పంపిణి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలో హౌసింగ్ బోర్డు కాలనీలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం 600 పైగా మట్టి వినాయకులను శుక్రవారం ఉచితంగా పంపిణీకార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు కణంపల్లి చిరంజీవి రెడ్డి హాజరై మట్టి వినాయకులను ప్రజలకు పంపిణి చేశారు. ఆయన మాట్లాడుతూ భారత దేశంలో బాలగంగాధర్ తిలక్ వినాయక ఉత్సవాన్ని ఒక మంచి ఉద్దేశంతో ఆనాడు ప్రారంభించారన్నారు. నేడు అన్ని మతాలు కలిసి ఎంతో ఐకమత్యంతో చేసే ఏకైక పండుగ వినాయక చవితి అన్నారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి మాట్లాడుతూ హౌసింగ్ బోర్డు కాలనీలో గత ఐదు సంవత్సరాల నుంచి మట్టి వినాయకులు ప్రతి ఏడాది పంచుతున్నామని ప్రజలందరూ కూడా మట్టి వినాయకుల వాడుతూ కాలుష్య నివారణ చేస్తూ ఎంతో భక్తి శ్రద్ధలతో వినాయక పూజలు చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి శ్రీధర్, అంజిబాబు, చంద్రశేఖర్ అశోక్ నగర్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ సీనియర్ నాయకులు కుళ్లాయప్ప,మల్లేశ్వరి, నాగరాజు,మల్లికా, ఆశావాది రవికుమార్, చిరంజీవి, శివ, చంద్రకళ, రాజేష్, వివేక్, ఓబీరెడ్డి, చక్రధర్, వీర, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.